గౌరవనీయులకు...
RAMRAJ
కాటన్
భారతీయ సంస్కృతి

సంపుటి 8 ● సంచిక 6 ● సెప్టెంబర్ 2025 ● వెల రూ.18/-

# తేటతెలుపు


తెలుగు మాసపత్రిక

| భావనలు |

## ప్రియమైన ఉపాధ్యాయులు

### ప్రత్యేక సంచిక






Available at Ramraj Showrooms And All Leading Textile Shops

గౌరవనీయులకు...
RAMRAJ
కాటన్
భారతీయ సంస్కృతి

ప్రేమాభిమానాలను, జ్ఞానాన్ని, క్రమశిక్షణను నేర్పిస్తూ
భవిష్యతరాలను అద్భుతంగా తీర్చిదిద్దుతోన్న
ప్రియమైన ఉపాధ్యాయిని ఉపాధ్యాయులను కీర్తిస్తూ నమస్కరించుదాం.
మనకు నేర్పిస్తుండే అందరినీ
ఉపాధ్యాయులుగా భావిస్తూ ఆరాధించేందుకు తగిన మార్గాన్ని సూచించే

# ప్రియమైన ఉపాధ్యాయులు

## ప్రత్యేక సంచిక



అనే ఉపయుక్తమైన పుస్తకాన్ని మీకు అందించడాన్ని
గర్వంగా భావిస్తున్నాము.

# గౌరవనీయులకు...

**నమస్కారం.**

ఒక దేశం అభివృద్ధి పథంలో దూసుకెళుతున్నట్లయితే, ఆ గౌరవానికి ముగ్గురు కారణకర్తలు. ఆ ముగ్గురు : తల్లి, తండ్రి మరియు గురువు. ఈ ముగ్గురికీ ఒక వ్యక్తి యొక్క జీవితాన్ని మార్చేయగల శక్తి ఉంటుంది. తల్లి, ఒక చిన్నారిని గర్భంలో మోస్తూ వుండొచ్చు; తండ్రి, ఒక చిన్నారిని తన భుజాలపై మోయవచ్చు; అయితే, భవిష్యత్తులో ఒక చిన్నారి సొంతకాళ్ళపై నిలబడేందుకు ఉపాధ్యాయులే అండదండలుగా ఉంటుంటారు.

నా జ్ఞాపకాల దొంతరలలో పరుగులు పెడుతోన్న మా యొక్క అధ్యాపకులందరినీ గుర్తు చేసుకుంటున్నాను. ఒకటవ తరగతిలో దురైస్వామి పంతులుగారు, 2-వ తరగతిలో వెంకటాచల పంతులుగారు, 3-వ తరగతిలో మారిముత్తు పంతులుగారు, 4-వ తరగతిలో పెరుమాళ్ పంతులుగారు, 5-వ తరగతిలో శ్యామల పంతులమ్మగారు, 6-వ తరగతిలో జయమ్మ పంతులమ్మగారు, 7-వ తరగతిలో నారాయణస్వామి పంతులుగారు, 8-వ తరగతిలో స్వామినాథ పంతులుగారు, 9-వ తరగతిలో విమల పంతులమ్మగారు, 10-వ తరగతిలో కరుప్పుస్వామి పంతులుగారు, 11-వ తరగతిలో నంజప్ప పంతులుగారు, ఎన్.సి.సి లో శిక్షకుడు సుబ్బుణి పంతులుగారు మరియు నటరాజ్ పంతులుగారు అంటూ అందరూ నాకు గుర్తుకొస్తూనేవుంటారు. దీనిని చదువుతున్నప్పుడు మీ మనోనేత్రాలలో కూడ వరుసగా మీ ఉపాధ్యాయిని ఉపాధ్యాయుల జ్ఞాపకాల అలలు ఎగిసెగిసిపడుతూ వుండొచ్చు.

ఆ పరమశివునికే, ఆయన కుమారుడు సుబ్రహ్మణ్యస్వామి 'ప్రణవమంత్రం' గురించి వివరించడం జరిగింది. కంబ రామాయణములో సీతాదేవి తండ్రి జనకమహారాజుకు శ్రీరామచంద్రమూర్తిని పరిచయం చేస్తోన్న విశ్వామిత్రుడు 'దశరథ మహారాజు తనయుడు' అనకుండా, 'వశిష్ఠమహర్షి శిష్యుడు'అంటూ పరిచయం చేసాడు.

ఒకసారి కంచి మహాస్వామి శ్రీ చంద్రశేఖరేంద్ర సరస్వతి స్వామి వారిని కొంతమంది పత్రికావిలేఖర్లు, ''మీరు ఈ మఠాధిపతి బాధ్యతను స్వీకరించిన పిదప, ఎప్పుడైనా ఆ విషయమై వేదన చెందేరా?'' అని ప్రశ్నించారు.అందుకుఆయన, ''అవును,వేదనచెందాను,నాకు పాఠాలను బోధించిన గురువుగారు వచ్చినప్పుడు, నేను లేచి నిలబడి ఆయనకు నమస్కరించలేకపోయాననే వేదన నన్ను పీడిస్తుంటుంది'' అని బదులిచ్చారు ఆ మహాస్వామి.

'చదువే జీవితానికి అభివృద్ధి పథం'అనేవిధంగా మారిపోయిన నేటి సామాజిక పరిస్థితుల మధ్య ఒక చిన్నారి తల్లిదండ్రుల దగ్గర పెరగడంకంటే, ఉపాధ్యాయిని ఉపాధ్యాయుల దగ్గర గడిపే సమయమే అధికం. అందుకే అధ్యాపక వృత్తికి గౌరవమర్యాదలు అధికం. అధ్యాపకునిగా తమ వృత్తి జీవితాన్ని ప్రారంభించి, భారత రాష్ట్రపతిగా ఎదిగిన డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ గారి పుట్టినరోజైన సెప్టెంబర్, 5 వ తేదీని 'ఉపాధ్యాయ దినోత్సవం'గా వేడుకలు జరుపుకుంటున్నాము. ఈ సందర్భంగా అధ్యాపకుల ప్రాధాన్యతను అవగతం చేసిన ముగ్గురు రాష్ట్రపతులను గుర్తుచేసుకోవడటం వలన ప్రియమైన ఉపాధ్యాయిని ఉపాధ్యాయులను గౌరవించినట్లవుతుంది.

'ప్రజలు నన్ను ఒక ఉత్తమ ఉపాధ్యాయునిగా భావించినట్లయితే, అది నాకు చాలా గొప్ప గౌరవంగా ఉంటుంది'అని చెప్పారు ఎ.పి.జె.అబ్దుల్ కలామ్‌గారు. భారతదేశ రాష్ట్రపతి, దేశాన్నే వైజ్ఞానిక రంగంవైపు ఆలోచించేవిధంగా ప్రోత్సహించిన శాస్త్రవేత్త... క్షిపణిని రూపొందించి భారతదేశానికి శక్తిని అందించిన సాధకుడు... ఈ గుర్తింపులు అన్నింటికంటే 'ఉపాధ్యాయుడు'అనే గుర్తింపునే కలామ్ గారు ఆశించారు. శాస్త్రవేత్తగా విధులను నిర్వహించి, పదవీవిరమణ పొందిన తరువాత, రాష్ట్రపతిగా పదవీబాధ్యతలను స్వీకరించి, పదవీ విరమణ పొందిన తరువాత కూడ ఆయన ఉపాధ్యాయ వృత్తినే ఇష్టపడి ఎంచుకున్నారు. 'ఒక దేశం యొక్క భవిష్యత్తు, తరగతి గదిలోనే ఉదయిస్తుంటుంది'అనే విషయాన్ని ఆయన అవగతం చేశారు.

ఒక ప్రియమైన అధ్యాపకుడు ఏవిధంగా ఉండాలనే విషయానికి సంబంధించి ఒక చక్కని ఉదాహరణగా మాజీ రాష్ట్రపతి శంకర్ దయాళ్ శర్మ పేర్కొనబడుతుంటారు. ఆయన ప్రభుత్వపరంగా ఒమన్ దేశానికి వెళ్ళినప్పుడు, ఆ దేశపు మహారాజుగారైన సుల్తాన్ కాబూస్ బిన్ సయ్యద్ విమానాశ్రయానికే వచ్చి, శంకర్ దయాళ్ శర్మ గారిని ఆహ్వానించడం జరిగింది. 'అది రాజకుటుంబ సంప్రదాయం కాదు. రాజుగారే విమానాశ్రయానికి నేరుగా వచ్చి స్వాగత వచనాలను పలుకవచ్చునా?'అనే ప్రశ్న తలెత్తింది. అందుకు సుల్తాన్, ''నేను భారతదేశంలోని పూణె విశ్వవిద్యాలయంలో చదువుకుంటున్నప్పుడు, నాకు గురువుగా బోధన చేసినవారు శ్రీ శంకర్ దయాళ్ శర్మగారు. నా గురువుగారిని గౌరవభావంతో నేను వెళ్ళి ఆహ్వానిస్తున్నాను, రాష్ట్రపతిని కాదు''అని జవాబిచ్చారు. విద్యార్థుల మనస్సులలో గురువు యొక్క స్థానానికి ఈ సంఘటన ప్రత్యక్షసాక్ష్యం.

ఇక మూడవ ఉదాహరణగా అమెరికా దేశపు మాజీ అధ్యక్షుడు అబ్రహాం లింకన్, తన కుమారుని యొక్క ఉపాధ్యాయునికి వ్రాసిన



ఉత్తరంలోని ముఖ్యమైన విషయాలను చెప్పాలనుకుంటున్నాను.

'నా కుమారునికి పుస్తకాలు అనే అద్భుత ప్రపంచం యొక్క తలుపులను తెరిచి చూపండి. అదేసమయంలో, ప్రకృతి యొక్క అద్భుతాన్ని చూస్తూ, అబ్బురపడుతుండటాన్ని నేర్పించండి. ఆకాశములో ఎగురుతుండే పక్షుల స్వతంత్రాన్ని, తేనెటీగల చురుకుదనాన్ని, పచ్చదనంతో కూడిన మొక్కలు పుష్పించే పువ్వుల అందాలను ఆస్వాదించడాన్ని నేర్పించండి. ఏమరుపాటుకు లోనవడంకంటే అపజయాన్ని పొందడం ఎంతో మేలైనదని వివరించండి. తోటిమనుషులు చెప్పే విషయాలను చెవియొగ్గి వినమని చెప్పండి. కష్టమైన సమయాలలో చిరునవ్వులతో ఉండటం ఎలాగ అనే విషయాన్ని తనకు నేర్పించండి. నాటకీయమైన జీవితాన్ని చూసినప్పుడు నవ్వుకోవడాన్ని, అబద్ధపు పొగడ్తలను వింటున్నప్పుడు హెచ్చరికతో ఉండాల్సిన విషయమై తనకు శిక్షణను అందించండి. అణచివేతను చూసినప్పుడు ఎదురొడ్డి నిలబడే ధైర్యాన్ని తన మనస్సులో బలపరచండి''అంటూ సాగుతోంది ఆయన వ్రాసిన ఉత్తరం.

ఒక తండ్రిగా, తన కుమారుడు ఎటువంటి ఉన్నతమైన జీవితాన్ని జీవించాలనే విషయాన్ని కోరుకుంటూ, అవన్నీ అధ్యాపకుడు తన కుమారునికి నేర్పించాలని అభ్యర్థిస్తోన్న ఈ ఉత్తరములో ఒక్కొక్క మనిషికి కావలసిన మంచి పద్ధతులు వ్యక్తీకరించబడ్డాయి.

'ఒకరు నేర్పిస్తున్నప్పుడు, ఇద్దరు నేర్చుకుంటుంటారు'అని పెద్దలవాక్కు. ఉపాధ్యాయులు నేర్చుకుంటూవున్నప్పుడే అత్యుత్తమ ఉపాధ్యాయులుగా ఉండేందుకు కుదురుతుంది. చదువు అనేది ఒక ఖాళీపాత్రలో ఏదో ఒకటి నింపడం కాదు. అది, ఒకరిలో జ్ఞానదీపాన్ని వెలిగించే అద్భుతమైన పని. ఒక మంచి ఉపాధ్యాయుడు తన విద్యార్థినీవిద్యార్థులను చక్కగా తీర్చిదిద్దుతుంటాడు. వారిని జ్ఞానాన్ని సేకరించే యంత్రాలుగా భావిస్తూ బోధించడమనేది జరుగదు. భావోద్వేగపరమైన ప్రశ్నలను అడిగి తెలుసుకోవడం, దేనినైనా బాగా ఆలోచించిన పిదప నిజాన్ని అర్థం చేసుకుంటుండే పరిపూర్ణ వ్యక్తులుగా మార్చేస్తుంటారు. పుస్తకాలనుంచి మాత్రమే కాకుండా, హృదయపూర్వకంగా నేర్పిస్తుండేవారే ప్రియమైన ఉపాధ్యాయిని ఉపాధ్యాయులుగా విద్యార్థినివిద్యార్థుల జీవితాలలో మార్పును కలిగించేందుకు కుదరుతుంది. విద్యార్థినివిద్యార్థులకు చదువును నేర్పించడంతో నిలిచిపోకుండా, వారికి మంచి పద్ధతులను అలవాటు చేస్తూ, వారి యొక్క ప్రతిభాపాటవాలను బలపరుస్తుంటారు ప్రియమైన ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు. సమాజం పట్ల అక్కరతో పని చేస్తుంటారు.

ప్రియమైన ఉపాధ్యాయిని ఉపాధ్యాయుల సంఖ్య పెరిగినట్లయితే, ఆరోగ్యవంతమైన సమాజం రూపొందుతుంటుంది. గౌరవనీయమైన ఉపాధ్యాయిని ఉపాధ్యాయులను కీర్తించడం ద్వారా, భవిష్యతరాలను సరైనమార్గంలో ముందుకు నడిపించుదాం.



The Culturepreneur

**గురుకృప**

**సర్వేజనా సుఖినోభవంతు!**

**కె.ఆర్. నాగరాజన్**

**వ్యవస్థాపకులు**

**రామ్‌రాజ్ కాటన్**



# ఆదరాభిమానాలతో ఆత్మీయ అధ్యాపకులు!

చంద్రకళ టీచర్ అంటే పాఠశాలలోని పిల్లలందరికీ అమితమైన భయం. ఆమె, లెక్కల పాఠాన్ని చెప్పినట్లయితే, చివరి బెంచీలో కూర్చున్న విద్యార్థులకు కూడ చక్కగా అర్థమవుతుంటుంది. దండించడంలో పేరుపొందిన టీచర్. తరగతి గదిలో కొంటె చేష్టలు చేస్తూండే పిల్లలను బెత్తంతో బాదుతుంటుంది. అదేసమయములో పిల్లలపట్ల అక్కరను చూపిస్తుంటుంది. తను పాఠాలను చెబుతుండే ప్లస్ 1, ప్లస్ 2 తరగతులలోనున్న ఒక్కొక్క విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులను గురించి, ఆ యా కుటుంబాల నేపథ్యాలను గురించి ఆమెకు బాగా తెలుసు.

పాఠశాల క్రీడామైదానంలో ఆడుకుంటున్నప్పుడు, ఎవరికైనా గాయాలైతే, పరుగెత్తుకుంటూ వెళ్ళి ప్రథమచికిత్సను చేసి, ఆసుపత్రికి పంపిస్తుంటుంది. ఎవరైనా ఉదయాన్నే అల్పాహారం తినకుండా, అలసటతో తరగతి బెంచీలో కూర్చున్నప్పుడు, ఆ విషయాన్ని గ్రహించిన చంద్రకళ టీచర్, పాఠశాలకు ఎదురుగానున్న భోజనశాలకు వెళ్ళి భోజనం చేసి రమ్మని పంపిస్తుంటుంది. ఆ భోజనశాలలో ఇందుకోసమే ఆమె పేరిట ప్రత్యేకముగా ఒక ఖాతా ఉంటుంది. ఆమె అందుకునే జీతంలో ఎక్కువ మొత్తం దీనికోసమే ఖర్చు అవుతుంటుంది. ఈవిధంగా ఆమె తన శిష్యులకు సాయపడుతుంటుంది.

ఒకరోజు కార్యాలయంలో పని ఉన్నందువలన తరగతి గదికి ఆమె ఆలస్యంగా చేరుకోవడం జరిగింది. ఆమె తరగతి గదిలోకి అడుగుపెడుతున్నప్పుడు కంటబడిన దృశ్యం ఆమెను ఆందోళనకు గురిచేసింది. విద్యార్థులు రెండు బృందాలుగా విడిపోయి తగాదా పడసాగారు. ఒకటే కేకలు, దెబ్బల శబ్దాలతో గందరగోళంగా అనిపించింది. అయితే, ఆమె తరగతి గదిలోకి ప్రవేశించిన మరుక్షణమే తరగతి గది నిశ్శబ్దంగా మారిపోయింది. అందరూ వాళ్ళ వాళ్ళ బెంచీలలో కూర్చున్నారు. భయంతో కన్నీటిపర్యంతమైపోతోన్న విద్యార్థినిని విషయమేమిటని అడిగిందామె. ఆ ఊర్లో రెండు ప్రాంతాలకు చెందిన విద్యార్థులకు మధ్య మామూలుగా హేళనతో కూడిన మాటలు, రెండు ప్రాంతాలకు చెందిన విద్యార్థులకు మధ్య కొట్లాటగా మారిన విషాదాన్ని వివరించింది ఆ విద్యార్థిని.

‘‘ఈవిధంగా వివక్షతను చూసే పిల్లలుగా మిమ్మల్ని నేను చూడలేకపోతున్నాను. ఒకే బెంచీలో కూర్చున్న సహవిద్యార్థిని మీరు ఎలాగ విరోధిగా భావిస్తున్నారు?’’అంటూ ఆమె కోపగించుకోవడముతో విద్యార్థులందరూ లేచి నిలబడి మన్నించమంటూ అభ్యర్థించారు. ‘‘ఇకపై ఈవిధంగా తగాదాలుపడము’’అంటూ రూఢీగా చెప్పారు.

ఆ తదనంతరం ఆమె పాఠాన్ని బోధించడం మొదలుపెట్టింది.


చాలా కష్టమైన లెక్కలను ఆమె వివరిస్తుండగా, తరగతిగది నిశ్శబ్దంగా ఉంది. జరిగిన తగాదా గురుతులు మాయంకాని పరిస్థితులలో ఈ పాఠం పిల్లల తలలకెక్కదనే విషయం ఆమెకు అవగతమయ్యింది.

పాఠాన్ని చెప్పడాన్ని నిలిపేసి, అందరూ విద్యార్థిని విద్యార్థులకు ఒక్కొక్కరికి ఒక్కొక్క పేపరు అంటూ అందించింది. ''ఒక్కొక్కరూ, మీ పేరు తప్ప, ఈ తరగతిలోనున్నవారందరి పేర్లను వరుసగా వ్రాయండి''అని చెప్పింది. అందరూ వ్రాసి ముగించారు. ''ఇప్పుడు మీరు వ్రాసిన ఒక్కొక్కరి పేరు ప్రక్కనే తనలో మీరు చూసిన ఒక గొప్ప లక్షణం లేకపోతే తన గురించి ఏదైనా మంచి విషయాన్ని వ్రాయండి''అని చెప్పింది. ఒక్కొక్క విద్యార్థిని విద్యార్థి, తరగతిలో నున్న తోటి విద్యార్థిని విద్యార్థులను గురించి ఒక ఉత్తమమైన అభిప్రాయాన్ని వ్రాయాలి, అందరూ ఆవిధంగా ఇవ్వడంతో, ఆ పేపర్లు అన్నింటినీ తీసుకున్న ఆ టీచర్ బయలుదేరింది.

ఆ వారం సెలవురోజులలో టీచర్ ఆ పేపర్లు అన్నింటినీ తీసి చూసింది. ఒక విద్యార్థిని గురించి మిగతా విద్యార్థినివిద్యార్థులందరూ వ్రాసిన విషయాలన్నింటినీ కత్తిరించి ఒక పేపరుపై అతికించింది. అందులో, సదరు విద్యార్థి గురించి తోటి విద్యార్థిని విద్యార్థులు అభిప్రాయాలు ఉంటాయి. ఈవిధంగా ప్రతి విద్యార్థిని విద్యార్థి యొక్క ఒక్కొక్క పేపర్‌ను సిద్ధం చేసింది. సదరు విద్యార్థిని విద్యార్థులను గురించి తన ఉన్నతాభిప్రాయాన్ని కూడ ఆ పేపరులో వ్రాసి, తను సంతకం చేసింది.

సోమవారం తరగతికి చేరుకోగానే దానిని అందరికీ అందించింది. విద్యార్థినీ విద్యార్థులు విభ్రాంతికి లోనయ్యారు. 'మనలను తోటి విద్యార్థిని విద్యార్థులు ఇంత గొప్పగా భావిస్తున్నారే!', 'మనలను ఇంతగా అభిమానిస్తున్నారా?' అంటూ ఒక్కొక్కరూ ఆనందపారవశ్యములో మునిగిపోయారు. ఆ తదనంతరం వారి మధ్య ఎటువంటి గొడవలు లేవు. వారి మధ్య స్నేహబంధాలు మరింతగా బలపడ్డాయి.

సంవత్సరాలు గడిచిపోయాయి. చంద్రకళ టీచర్ ఆ తరువాత మూడు పాఠశాలలకు మార్చబడి, ఇప్పుడు వేరొక జిల్లాలో పని చేస్తోంది. ఒకరోజు అకస్మాత్తుగా ఆ ఊరు నుంచి చరవాణి పిలుపు. ''అకస్మాత్తుగా వసంత్ చనిపోయాడు. రేపు అతనికి అంత్యక్రియలు. మీరు తప్పకుండా రావాలని అతని తల్లిదండ్రులు ఎదురుచూస్తున్నారు''అంటూ ఆమెతోపాటు పనిచేసిన ఒక ఉపాధ్యాయుడు విషయాన్ని తెలియజేశాడు.



ఆమెకు వసంత్ గుర్తున్నాడు. ఆ తరగతిగదిలో పోట్లాటకు దిగిన ఇద్దరిలో అతను ఒకడు. ఆ తరువాత చక్కగా చదివి, పాఠశాలలో ప్రథమశ్రేణి మార్కులతో ఉత్తీర్ణుడయ్యాడు. భారతసైన్యంలో అధికారిగా నియమితుడయ్యాడు. సరిహద్దులలో తీవ్రవాదుల దాడులను అడ్డుకునే పోరాటంలో అతను ప్రాణాలను కోల్పోయిన విషయాన్ని చంద్రకళ టీచర్ దినపత్రికలలో చదివింది. మనస్సులో అతనికి అంజలి ఘటించింది. ఇప్పుడు అతని కుటుంబసభ్యులు పిలుస్తున్నందువలన ఆ ఊరుకు బయలుదేరింది.

వసంత్ తల్లిదండ్రులు, చంద్రకళ టీచర్ చేతులను పట్టుకుని కన్నీటిపర్యంతమైపోయారు. టీచర్ అంజలి ఘటించగానే, కొంత మంది సైనిక అధికారులు ఆమె దగ్గరకు వచ్చారు. ''వసంత్ లెక్కల టీచర్ మీరేనా? మీ గురించి తను ఎప్పుడూ చెబుతూనేవుంటాడు'' అని చెప్పిన సదరు సైనిక అధికారులు, ఆమెకు ఒక పర్సును అందించారు. ''ఇది ఎప్పుడూ వసంత్ జేబులోనే ఉంటుంది. ఇందులోనున్న పేపరును తను రోజూ తీసుకుంటూ చదువుకుంటుంటాడు''అని చెప్పి, ఆ పేపర్‌ను చూపించారు.

చంద్రకళ టీచర్ ఆశ్చర్యంలో మునిగిపోయింది. తరగతి గదిలోని తోటి విద్యార్థిని విద్యార్థులు వసంత్ గురించి గొప్పగా వ్రాసిన వాక్యాల కాగితపు ముక్కలను తను అంటించిన పేపర్. పలుమార్లు చదువుతూ మడతపెడుతుండటం వలన అక్కడక్కక చిరిగిపోవడముతో టేప్‌తో అంటించబడింది. ''దీనిని ఒక బొక్కెసంలాగ భావిస్తుండేవాడు. ఇదే తన జీవితాన్ని మార్చేసిందని చెబుతుండేవాడు'' అంటూ సదరు సైనిక అధికారులు చెప్పారు.

వసంత్ యొక్క తోటి విద్యార్థినివిద్యార్థులు చంద్రకళ టీచర్ దగ్గరకు చేరుకున్నారు. ''నా పేపర్‌ను నేను అందంగా ఫ్రేం కట్టించి, ఇంట్లో గోడకు తగిలించుకున్నాను''అని ఒకరు చెప్పగా, ''మా కార్యాలయంలో మేజాబల్లపై అదే ఉంటుంది. దానిని చూసిన తరువాతే రోజూ నా పనులను మొదలుపెడుతుంటాను''అని ఇంకొకతను చెప్పాడు. ఆవిధంగా విద్యార్థిని విద్యార్థులు ఆరోజు తను అందించిన పేపరులను జాగ్రత్తగా పెట్టుకున్నారనే విషయం ఆమెకు అవగతమయ్యింది. తను సాధారణంగా చేసిన ఒక విషయం, ఇంత గాఢంగా విద్యార్థిని విద్యార్థుల మనస్సులలో నాటుకుపోయి, ఇంత మార్పులను కలుగజేసిందనే విషయాన్ని గ్రహించిన చంద్రకళ టీచర్ ఆనందంతో కన్నీటిపర్యంతమైపోయింది.

చక్కగా దిశానిర్దేశం చేస్తుండే ఉపాధ్యాయిని ఉపాధ్యాయులను శ్రద్ధాభక్తులతో గౌరవించుదాం. ●

## అనుభవాలను అధ్యయనం చేద్దాము!



ఒక గణినియంత్రం నుంచి ఇంకొక గణినియంత్రానికి సమాచారాన్ని పంపించినట్లుగా, జ్ఞానసంపదను తన మెదడు నుంచి విద్యార్థినివిద్యార్థుల మెదడులకు పంపించడం ఉపాధ్యాయుని పని కాదు! సముద్రంలోని నౌకలకు, సముద్రపు ఒడ్డునున్న దీపగృహం (లైట్‌హౌస్) దారిచూపుతూ, క్షేమంగా తీరానికి చేరవేస్తున్నట్లుగా, జ్ఞానసంపద యొక్క దిశను చూపిస్తుండేవారే ఉపాధ్యాయుడు!

పాఠశాలలో, కళాశాలలో చదువుకుంటున్న విద్యార్థినివిద్యార్థులకు పలువిధాలైన సందిగ్ధతలు ఎదురవుతుంటాయి. కొంతమందికి 'ఏవిధంగా జయించాలి?' అనే విషయం తెలియదు. మరికొంతమందికి 'మనం జయించగలం'అనే విషయంకూడ తెలియదు. అందరి మనస్సుల్లో ఆత్మవిశ్వాసాన్ని బలపరిచి, జీవితములో విజయవంతమైన వ్యక్తులుగా రూపుదిద్దుతుండేది ఉపాధ్యాయులే! అటువంటి గొప్ప ఉపాధ్యాయిని, ఉపాధ్యాయుల శిష్యులు భాగ్యవంతులు.

## అధ్యాపకుని అవతారాలు!



ఒక ప్రియమైన అధ్యాపకుడు పలు అవతారాలను ధరిస్తుంటాడు. తన తరగతిగదిలో నున్న 40 మందికి పైగా విద్యార్థినివిద్యార్థులకు ఒక తల్లిగా, ఒక తండ్రిగా ఉంటుంటాడు. పిల్లలు, తమ జీవితాలలో ఏవిధంగా పైకెదగాలనే విషయానికి సంబంధించి, తన జీవితాన్నే ఉదాహరణగా చూపిస్తుండే రోల్‌మోడల్ కూడ ఆయనే. మంచి స్నేహితునిగా, అక్కరతో వాళ్ళను పరామర్శిస్తుండే కాపలాదారునిగా ఉంటుంటారు. వారి యొక్క భవిష్యజీవితానికి మార్గదర్శి ఆయనే. వారికి ఎదురవుతుండే సమస్యలకు తగిన పరిష్కారాలను సూచిస్తూ సాయపడుతుండేది ఆయనే. అన్ని ప్రశ్నలకు తమ ఉపాధ్యాయుని దగ్గర తగిన జవాబులు ఉంటాయని పిల్లలు నమ్మడం వలన, వారు వెదుకుతుండే 'గూగుల్'కూడ ఆయనే! అందుకే విద్యార్థిని విద్యార్థులకు అధ్యాపకులు ఆరాధ్యదైవాలుగా ఉంటుంటారు.

## తరగతిగదిని దాటి మార్గదర్శి!



తరగతిగదిలో పాఠాలు బోధించడంతో ఒక ఉపాధ్యాయుని యొక్క పని పూర్తికావడం లేదు. తన దగ్గర శిక్షణ పొందుతోన్న విద్యార్థిని విద్యార్థులు, ఎటువంటి పరిస్థితుల నుంచి వస్తున్నారనే విషయాన్ని గ్రహించడం, వారు విద్యను అభ్యసించేందుకు అడ్డంకిగా ఉంటుండే విషయాల్ని విద్యార్థిని విద్యార్థులతో కలిసిపోయి తొలగించడం, విద్యార్థిని విద్యార్థుల మానసికబలాన్ని బలపరుస్తూ మార్గనిర్దేశం చేయడమే ఉపాధ్యాయుల బాధ్యత.

ప్రైవేట్ పాఠశాలల్లో చదువుకుంటుండే విద్యార్థిని విద్యార్థులకు తల్లిదండ్రుల యొక్క మార్గనిర్దేశం, చదువుకునేందుకు అవసరమైన వసతిసౌకర్యాలు లభిస్తుంటాయి. అక్కడ ఉపాధ్యాయుల యొక్క పాత్ర, తరగతిగదిలో పాఠాలను బోధించడంతో నిలిచిపోయినప్పటికీ, ప్రైవేట్ పాఠశాలలకు చెందిన విద్యార్థిని విద్యార్థులు తమ కోసమైన అవకాశాలను వెదుకుతూ అందుకోగలరు. ప్రభుత్వ పాఠశాలల్లో అది సాధ్యం కాదు. పేదరికంతో కూడిన జీవితాల నుంచి పురోగమన మార్గాలకోసం ఆ విద్యార్థిని విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలల్లోనే వెదుకుతుంటారు. ఆ విద్యార్థిని విద్యార్థులకు ఒకే ఒక మార్గదర్శి ఉపాధ్యాయుడే. కాబట్టి తరగతి గదిని దాటి ప్రభుత్వపాఠశాల విద్యార్థిని విద్యార్థులను అర్థంచేసుకుంటుండే వారే ప్రియమైన ఉపాధ్యాయులుగా ఉంటుంటారు.



## ప్రశ్నలను సంధించి పాఠాలను చెప్పినవారు!

ప్రపంచంలో గొప్ప ధనవంతులలో ఒకరైన 'మైక్రోసాఫ్ట్' వ్యవస్థాపకులు బిల్‌గేట్స్, ఒకరిని గురించి ప్రస్తావిస్తూ, ఆయన నా యొక్క అత్యుత్తమ ఉపాధ్యాయుడు అని చెప్పాడు. ఆయనకు గణినియంత్రం సాంకేతిక పరిజ్ఞానాన్ని నేర్పించిన వ్యక్తినో, డబ్బులను సంపాయించేందుకు మార్గ నిర్దేశం చేసిన వ్యక్తినో, వ్యాపారసూత్రాలను బోధించిన వ్యక్తినో ఆవిధంగా పేర్కొనలేదు. అందుకు బదులుగా, తన ప్రాథమిక పాఠశాలలోనున్న ఫ్లాంచ్ కాఫీన్ అనే పుస్తకశాలాధికారినే (లైబ్రేరియన్) అత్యుత్తమ ఉపాధ్యాయునిగా చెబుతున్నాడు.

పాఠశాల ప్రాయంలో గేట్స్ చాలా బిడియస్తుడు. తన చేతివ్రాత కూడ పిచ్చిగీతలుగా ఉంటుం టుంది. సగటు మార్కులను పొందుతుండే సాధారణ విద్యార్థి. తన మనస్సులోని భావాలను బయటకు వ్యక్తీకరించడమనేది జరుగదు. అదేవిధంగా గ్రంథాలయానికి వెళ్ళి, తను తీసుకుని చదువుతుండే పలు పుస్తకాలు స్త్రీలకు సంబంధించినవిగానే ఉంటుంటాయి.

పుస్తకశాలాధికారి ఫ్లాంచ్ నన్ను ఎంతగానో ఆదరించాడు. ''పుస్తకపఠనం మంచి విషయం. అవి స్త్రీలకు సంబంధించిన పుస్తకాలు అయినప్పటికీ ఫర్వాలేదు అని చెప్పారు. నాకు ఎటువంటి పుస్తకాలు నచ్చుతాయనే విషయాన్ని అడిగి, వాటిని ఎక్కడెక్కడో వెదికి, నాకు అందిస్తుండేవాడు. పూర్తిగా చదివి, తిరిగి ఇస్తున్నప్పుడు, 'ఆ పుస్తకంలో నీకు ఏది బాగా నచ్చింది?' అని అడిగేవాడు. 'దానిని చదివి ఏం నేర్చుకున్నావు?'అని ప్రశ్నించేవాడు. ఆయన ప్రశ్నలే నేను ఎక్కువ పుస్తకాలను చదివేవిధంగా, పలు విషయాలను నేర్చుకునేవిధంగా చేసింది. అదే నా జీవితాన్ని మార్చేసింది'' అని వివరించారు బిల్‌గేట్స్. ఉత్తమ అధ్యాపకులు మీ జీవితాన్నే మార్చేస్తుంటారు.

## కలగలసిపోయేవిధంగా చేయండి!

ఇద్దరు ఉపాధ్యాయులను గురించి ఊహించండి. చంద్రశేఖర్ అనే మొదటి ఉపాధ్యాయుడు, సరైన సమయానికి తరగతి గదికి వస్తుంటాడు. ఈరోజు చెప్పాల్సిన పాఠాన్ని గురించిన విషయాలను నిన్నే ఇంట్లో పద్ధతి ప్రకారం వ్రాసుకుంటాడు. ప్రభుత్వం నిర్ణయించిన రోజులలోపు పాఠాలను బోధించి, ముగిస్తుంటాడు. ఒక్కొక్క పాఠాన్ని బోధిస్తున్నప్పుడు, విద్యార్థిని విద్యార్థులు నోట్స్ వ్రాసు కునేవిధంగా చేస్తుంటాడు. రోజూ హోంవర్క్‌ను అందిస్తూ, వాటిని సరిదిద్దుతుంటాడు. పద్ధతి ప్రకారం పరీక్షలను పెడుతుంటాడు. తక్కువ మార్కులను పొందినవారిని ''ఎందుకు తక్కువ మార్కులు?'' అని ప్రశ్నించడు. ఎక్కువ మార్కులను పొందినవారిని పొగడటం అనేది జరుగదు.



మోహనరావు అనే ఇంకొక ఉపాధ్యాయుడు వేరే విధం. ఆయన ఎటువంటి నోట్స్ వ్రాయడ మనేది జరుగదు. పాఠాలను బోధిస్తున్నప్పుడు పలు విషయాలను గురించి మాట్లాడుతుంటాడు. బాగా పరిశీలిస్తే, విద్యార్థిని విద్యార్థులు చదువుతోన్న పాఠం, జీవితంలో ఏ యే సందర్భాలలో ఉప యోగపడుతుందనే విషయం ఆ మాటల ద్వారా అవగతమవుతుంటుంది. ఆయన తరగతిలో విద్యార్థిని విద్యార్థులు చాలా సంతోషంగా ఉంటుంటారు. ఎక్కువ ప్రశ్నలను అడుగుతుంటారు. బాగా ఆలోచించిన పిదప జవాబులను చెప్పమని చెబుతుంటాడు. ఆత్మవిశ్వాసంతో మాట్లాడుతుండే విద్యార్థిని విద్యార్థులను అభినందిస్తుంటాడు. అలసటతో కనిపిస్తుండే విద్యార్థిని విద్యార్థులను పిలిచి, అక్కరతో విషయమేమిటని అడిగి, వారిని సాంత్వన పరుస్తుంటాడు.

మొదటి అధ్యాపకుడు తన బాధ్యతలను సరిగానే చేస్తున్నాడు. కానీ, ఒక ఉపాధ్యాయుడు సరిగ్గా పాఠాలను బోధించడం మాత్రమే ప్రధానం కాదు. ఏవిధంగా చదువును చెబుతున్నారనే విషయమే ముఖ్యాతిముఖ్యం. విద్యార్థిని విద్యార్థులు ఉత్సాహంగా చదువుకోవాలి. తరగతిగది సంభాషణలతో వారు పాల్గొనాలి. తమ ప్రతిభాపాటవాలను వ్యక్తీకరించేవిధంగా విద్యార్థినివిద్యార్థులకు తగిన అవ కాశాలను కల్పించాలి. ఈవిధంగా రెండవ ఉపాధ్యాయుడే ప్రియమైన ఉపాధ్యాయుడు.

# జీవితపర్యంతం మార్గనిర్దేశం చేయండి!

తన సొంతడబ్బులతో ప్రభుత్వ పాఠశాలలో స్మార్ట్‌క్లాస్ సౌకర్యాన్ని ఏర్పాటుచేసిన ఉపాధ్యాయుడు... స్నేహితుల నుంచి ఆర్థిక సాయాన్ని అభ్యర్థించి ప్రాథమిక పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులందరికీ మేజాబల్లలు - కుర్చీలను ఏర్పాటు చేసిన ఉపాధ్యాయుడు... విద్యార్థిని విద్యార్థులు పాఠశాలకు వచ్చేందుకు ఆటోను కొనిన ఉపాధ్యాయుడు... కొరోనా కాలంలో పిల్లలు ఆన్‌లైన్ క్లాసుల ద్వారా చదివేందుకు, తన తరగతిలోనున్న విద్యార్థిని విద్యార్థులందరికీ స్మార్ట్‌ఫోన్స్ కొనిచ్చిన ఉపాధ్యాయుడు...ఈ విధంగా కొన్నివందలమంది ప్రియమైన ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు మన చుట్టూ ఉన్నారు. పాఠశాల రోజులను దాటుకుని జీవితాంతంవారు, తమ విద్యార్థిని విద్యార్థులకు మార్గనిర్దేశం చేస్తూ ఉంటారు. వారిలో ఉంటుండే కొన్ని సాధారణ లక్షణాలు...

- 'ఈకాలపు పిల్లలందరూ ఇంతే' అంటూ సాధారణంగా అందరినీ నిందించడమనేది జరుగదు. 'మా పిల్లలందరూ తెలివైన వారు'అంటూ అందరినీ పొగడ్తలతో ముంచేయడం జరుగదు. ఒకరు చేసే తప్పుకు, ఒకరు చేసే సాధనకు, వారు మాత్రమే బాధ్యత వహించేవిధంగా చేస్తుంటారు.

- విద్యార్థిని విద్యార్థుల ఆసక్తి, వారు ప్రశ్నిస్తుండే వేగమే వారి యొక్క పునాదులని అవగతం చేసుకుంటుంటారు. పాఠాలను చెబుతున్నప్పుడు విద్యార్థిని విద్యార్థులు నీరసంగా ఉన్నట్లయితే, తగిన జవాబులు చెప్పకుండా ఉన్నట్లయితే, తమ యొక్క బోధన పద్ధతిని మార్చుకుంటుంటారు.



- 'అర్థమయ్యిందా?'అని అడగ్గానే, విద్యార్థిని విద్యార్థులందరూ తలలు ఆడిస్తుంటారు. ఆ విషయాన్ని ఈ అధ్యాపకులు నమ్మడమనేది జరుగదు. తెలివైన విద్యార్థి, ఒకస్థాయికి చక్కగా చదువుతుండే విద్యార్థి, సగటు విద్యార్థి, సాధారణ విద్యార్థి అంటూ నలుగురైదుగురుని ప్రశ్నించిన తదనంతరమే రూఢీచేసుకుని, ఆ తదనంతరమే వేరొకపాఠాన్ని బోధించడం జరుగుతుంటుంది.

- ఒక్కొక్కవిద్యార్థిని,విద్యార్థియొక్క నేర్చుకునే ప్రతిభ అనేది విభిన్నంగా ఉంటుందనే విషయం వారికి తెలుసు. విద్యార్థిని విద్యార్థుల ముందు నిలబడి మొత్తం పాఠాన్ని బోధించడం కంటే, ఒక్కొక్కరితో సంభాషిస్తూ నేర్పించడాన్నే ఇష్టపడుతుంటారు.

- అనవసరంగా కోపగించుకోరు. పెద్దగా అరుస్తూ తిట్లదండకాన్ని వల్లించరు. అన్ని సమయాలలో వారి యొక్క వదనాలు చిరునవ్వులతోనే ఉంటుంటాయి. ఆవిధంగా ఉంటున్నప్పుడే పిల్లలు, తమతో ఆప్యాయముగా కలసిపోతుంటారనే విషయం వారికి తెలుసు. విద్యార్థిని విద్యార్థులు చదువుతుండే వేగానికంటే, వారి యొక్క ఆలోచన విధానానికి ప్రాముఖ్యతను అందిస్తుంటారు. విభిన్నంగా ఆలోచిస్తుండే పిల్లలను పొగడుతూ ప్రోత్సహిస్తుంటారు.

- తరగతిగదిలోని పిల్లలందరి పేరులను చక్కగా గుర్తుంచుకుని, వారి యొక్క పేరులతోనే ఆ యా పిల్లలను పిలుస్తుంటారు. శరీరాకృతికి సంబంధించి హేళన చేయడం, మారుపేరులను పెట్టి పిలుస్తుండటం అంటూ చేయరు. ఏ ఒక్క కారణాన్ని చూపిస్తూ పిల్లలను విభిన్నంగా చూడటమనేది జరుగదు.

- తాము చదువుకున్న రోజులలాగ లేకుండా నేటి చిన్నారులు ఇంకొక కాలంలో పెరుగుతున్నారనే విషయం వారికి చక్కగా తెలుసు. ''మేమందరం, ఆకాలంలో...''అంటూ గతకాలపు జ్ఞాపకాలను ప్రస్తావించకుండా, నేటి కాలానికి తగిన విషయాలను చక్కగా బోధిస్తుంటారు.

- అన్ని విషయాలను వెనువెంటనే తలక్రిందులుగా మార్చేయాలని ఆశించరు. ఆ యా విషయాలు విద్యార్థిని విద్యార్థులను భయపెడుతుంటాయనే విషయం వారికి తెలుసు. ఆ యా మార్పులను కొంచెంకొంచెంగా అలవాటు చేస్తుంటారు. తద్వారా మార్పులనేవి సుసాధ్యమవుతుంటాయి. విద్యార్థిని విద్యార్థుల భవిష్యత్తుకు మంచే జరుగుతుంటుంది.

- 'విద్యార్థినివిద్యార్థులకు పాఠాలను బోధించడం మాత్రమే మన పని కాదు, వారు నేర్చుకునేందుకు తగిన అండదండలుగా ఉండటమే మన పని'అనే విషయాన్ని వారు అవగతం చేసుకుని ఉంటారు. అందుకు పూర్తి బాధ్యతను స్వీకరిస్తుంటారు. ఒక విద్యార్థి, విద్యార్థిని తమ ప్రతిభను గుర్తించుకునేవిధంగా తగిన సాయాన్ని చేస్తుంటారు. ●

# ఇష్టమైన ఉద్యోగం ఇదే కదా!



చదువు అనేది ఒక చిన్నారి తన తెలివితేటలను పెంచుకునేందుకు, తనకు తెలియని విషయాలను అర్థం చేసుకునేందుకు ఉపయోగపడుతుండే ఒక కళ. ప్రియమైన ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు ఆ కళను ఏవిధంగా నేర్పిస్తుంటారు?

- తనకు అర్థంగాని పాఠాలతో సందిగ్ధతతో, భయంతో వస్తూ ఉండే పిల్లల చేతులను పట్టుకుని దారి చూపుతూ, 'ఇది భయపడాల్సిన విషయం కాదు' అనే స్పష్టతను కలిగివుంటారు.
- ఏ ఒక్క పాఠాన్ని అయినా చెప్పేందుకు ముందు, చివరి బెంచ్ పిల్లలకు కూడ అర్థమయ్యేవిధంగా చెప్పేందుకు తగిన శిక్షణను పొందుతుంటారు.
- ఒక్కొక్క విద్యార్థిని విద్యార్థికి ఒక్కొక్కరోజు 'నేనున్నాను' అంటూ నమ్మకాన్ని కలిగిస్తుంటారు.
- తన యొక్క విద్యార్థిని విద్యార్థుల ఒక్కొక్కరి జీవితంలో ఒక్కొక్క రోజులో మనం మార్పును ఏర్పరచాలనే విషయాన్ని ఎట్టి పరిస్థితులలో మరచిపోవడమనేది జరుగదు.
- తనకు తెలియకుండా తరగతిగదిలో ఏదైనా తప్పు జరిగినట్లయితే, ఏమాత్రం ఆలస్యం చేయకుండా ఆ తప్పును సరిదిద్దుతుంటారు.
- తనకు బాగా తెలిసిన ఒక పాఠాన్ని, అదే స్థాయిలో పిల్లలు తెలుసుకోవాలనుకుంటూ అందుకు తగిన ప్రయత్నాలను చేస్తూ పిల్లలకు నేర్పిస్తుంటారు.
- నిన్నటికంటే ఒక్కొక్కరోజు నేర్పించే విషయంలో కాస్తంత అభివృద్ధిని సాధించివుంటారు. తమ యొక్క విద్యార్థిని విద్యార్థుల చదివే ప్రతిభను ఆ స్థాయికి అభివృద్ధి చెందేవిధంగా చేస్తుంటారు.
- ధైర్యంగా మాట్లాడుతుండే చిన్నారి, సిగ్గు బిడియంతో నిలబడుతుండే చిన్నారి, దుడుకుతనంతో కొంటెచేష్టలు చేస్తుండే చిన్నారి అంటూ ఒక్కొక్క విద్యార్థిని, విద్యార్థి లక్షణాలను అవగతం చేసుకుని, వారిని సమానత్వంతో చూస్తుంటారు.
- మంచి మార్కులను పొందుతుండే విద్యార్థిని విద్యార్థులను పొగడుతోన్న అదే సమయంలో, ఉత్తీర్ణత సాధించలేని విద్యార్థిని విద్యార్థుల సమస్యలను తెలుసుకుని, వాటిని పరిష్కరించేందుకు ప్రయత్నిస్తుంటారు.
- తప్పులు చేస్తుండే విద్యార్థిని విద్యార్థులను సరిదిద్దేందుకు సరైన సమయంలో శ్రద్ధాభక్తులతో రంగంలోకి దిగి, వారిని సరైన మార్గంవైపుకు నడిపిస్తుంటారు.
- ఎంతటి క్లిష్టపరిస్థితులలోనైనా విసుగు, కోపావేశాలకు లోనుకాకుండా, అన్ని విషయాలను ఓర్పుతో ఎదుర్కొంటూ, విద్యార్థిని విద్యార్థులతో కలగలసిపోతుంటారు.
- పాఠాన్ని చెబుతున్నప్పుడు కొంతమంది పిల్లలు, ఆ పాఠాన్ని సరిగ్గా వినకపోవచ్చు. వారి యొక్క దృష్టిని చదువువైపుకు మళ్ళించేందుకు శ్రద్ధాభక్తులతో ప్రయత్నిస్తుంటారు.
- పిల్లల చేష్టలలో ఏ యే విషయాలను అక్కరతో గమనించాలి? ఎటువంటి విషయాలను పట్టించుకోకూడదనే విషయంలో స్పష్టతను కలిగివుంటుంటారు.
- అందరు పిల్లలు ఎటువంటి సందిగ్ధత లేకుండా తమను సంప్రదించేందుకు తగిన సౌకర్యాలను కల్పిస్తుంటారు. ఏమాత్రం భయపడకుండా ప్రశ్నించగల ధైర్యాన్ని అందిస్తుంటారు.
- పిల్లలకు నేర్పించడంలో ఒక మార్గదర్శిగా, మార్గనిర్దేశనంలో ఒక తండ్రిలాగ, క్రమశిక్షణతో ఉండేవిధంగా చేయడంలో ఒక తల్లిగా ఉంటూ గౌరవనీయమైన ప్రత్యక్షదైవముగా మారిపోతుంటారు.

'ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులందరికీ ముందుస్తు ఉదాహరణలు. ఎందుకంటే, అధ్యాపకులు అనే కిటకీల నుంచే పిల్లలు తమ యొక్క భవిష్యత్తును చూస్తుంటారు' అంటూ ఒక హితోక్తి ఉన్నది. అటువంటి ఒక రోల్‌మోడల్ అధ్యాపకునికి సంబంధించిన విషయం ఇది...

ఒక విద్యార్థి పదవ తరగతి పరీక్షలలో ప్రథమస్థాయిలో మార్కులను సాధించాడు. పాఠశాలలోని అధ్యాపకులందరూ అతడిని అభినందించారు. ప్రధానోపాధ్యాయుడు అతడిని పిలిపించి అభినందించాడు. ''తరువాత ఏం చేయబోతున్నావు?''అని ప్రశ్నించాడు. అందుకు సదరు విద్యార్థి, ''పాలిటెక్నిక్ వంటి చదువులను చదువుకునేందుకో లేకపోతే ఈ పాఠశాలలోనే ఉన్నతవిద్యను చదువుకునేందుకో నావల్ల కుదరదు సార్. నాకు ఫీజును చెల్లించి, పుస్తకాలను కొనిపెట్టి, బడికి పంపించగల ఆర్థిక స్తోమత మా కుటుంబానికి లేదు సార్''అని బదులిచ్చాడు. ఫీజు చెల్లించకుండా పాఠశాలలో చదువుకునేందుకు కుదరదని ఆయన చెప్పాడు. ఆ విద్యార్థి చెల్లెలు కూడ తన చదువును కొనసాగించలేకపోయింది.

ఏమరుపాటుతో ఇంటికి చేరుకున్న అతను, పంక్చర్ కొట్టులో పనికి చేరాడు. కొన్నిరోజులకు ముందు చనిపోయిన అతని తండ్రి, ఈ కొట్టులోనే పని చేస్తుండేవాడు. నాలుగు ఇళ్ళల్లో ఇంటిపనులను చేస్తూ కుటుంబాన్ని నెట్టుకొస్తోన్న తల్లికి, తనవల్ల కుదిరిన సాయాన్ని చేయాలని అతను పనిలో చేరాడు. అయితే, చదువుకోవాలనే ఆశ అతని మనస్సునిండుగా ఉంది. అప్పుడప్పుడు అతని పాఠశాల స్నేహితులు వచ్చి, తమ విచారాన్ని వ్యక్తం చేస్తూ వెళ్తుంటారు.

మూడురోజుల తరువాత అతని సహవిద్యార్థి ఒకతను వచ్చి, అతడిని ప్రధానోపాధ్యాయుడు పిలుస్తున్నట్లుగా చెప్పాడు. తను ఫీజు చెల్లించలేకపోవడం వలన టి.సి. ఇచ్చేందుకు పిలుస్తున్నారని భావించి, తన తల్లితోపాటు పాఠశాలకు వెళ్ళాడు. ప్రధానోపాధ్యాయుడు వారిని తన గదిలోకి పిలిపించి మాట్లాడాడు. ''బాగా చదువుతోన్న ఈ పిల్లాడిని చదివించండి అమ్మా! కష్టాలలో ఉన్నప్పటికీ చదివించడాన్ని వదిలేయరాదు. తను చక్కగా చదువుకుని పెరిగి పెద్దవాడై మిమ్మల్ని చక్కగా చూసుకుంటాడు''అని చెప్పాడు.


''నేను సంపాయించేది ఇంటి బాడుగకు, వీడికి, వీడి చెల్లెలుకి తిండి పెట్టేందుకే సరిపోతుంది అయ్యా. వీళ్ళను ఎలాగ చదివించగలను?''అంటూ వేదనతో చెప్పింది ఆ తల్లి. ''నేను చెప్పేది వినండి అమ్మా. ప్రభుత్వ పాఠశాలలో ఫీజు చాలా తక్కువ. ఇతనికి, ఇతని చెల్లెలికి ఫీజును చెల్లించడం జరిగింది. ఇద్దరికీ పుస్తకాలు, ఈ సంవత్సరానికి కావలసిననోటుపుస్తకాలు, ఇద్దరికీ మూడు జతల యూనిఫాం దుస్తులు సిద్ధంగా ఉన్నాయి. మధ్యలో ఎటువంటి ఖర్చులు ఎదురైనప్పటికీ చూసుకుంటారు. ఇద్దరూ క్రమంతప్పకుండా పాఠశాలకు వచ్చి చదువుకుంటే చాలు''అని చెప్పాడు ప్రధానోపాధ్యాయుడు.

''అయ్యా, మా ఫీజులు కట్టింది ఎవరు?''అంటూ ఆ విద్యార్థి ఆశ్చర్యముతో అడగ్గా, ''లేదు బాబూ! ఆ విషయాన్ని ఎవ్వరికీ చెప్పొద్దని అతని అభ్యర్థన''అంటూ సదరు వ్యక్తిని గురించి చెప్పలేదు. ఆ తల్లి మనఃపూర్వకంగా కృతజ్ఞతలను తెలియజేసింది.

ఆ తరువాత రెండు సంవత్సరాలలో అతనికి ఒక పెన్సిల్ అవసరమైనప్పటికీ, అది కరెక్టుగా పాఠశాల కార్యాలయంలో లభిస్తుంటుంది. అతనికి ఆశ్చర్యంగా అనిపిస్తుంటుంది. కొన్ని ప్రశ్నలకు అతనికి జవాబులు తెలియకపోయినప్పటికీ, పాఠంలోని మిగతా ప్రశ్నలన్నింటికీ అతనికి జవాబులు తెలుసు. పిచ్చిపట్టినట్లుగా చదువుతుంటాడు. పాఠశాల పరీక్షలకు ముందుగానే అతను కొన్ని ప్రవేశ పరీక్షలకు హాజరయ్యాడు. అందుకోసం ప్రక్కనున్న నగరానికి వెళ్ళి ఒక కోచింగ్ సెంటర్‌లో కొన్నిరోజులపాటు శిక్షణను పొందాడు. అన్నింటికీ సదరు 'అదృశ్యవ్యక్తి' సాయం చేయసాగాడు.

భారతదేశంలోని ప్రసిద్ధిచెందిన విద్యాసంస్థలో అతనికి ఇంజినీరింగ్ చదువుకునేందుకు అవకాశం లభించింది. సంతోషంతో ప్రధానోపాధ్యాయుని గదిలోకి వెళ్ళిన అతను, ''ఇప్పుడైనా చెప్పండి సార్! నేను చదువుకునేందుకు సాయం చేస్తున్నది ఎవరు? ఆయనకు కృతజ్ఞతలు చెప్పకపోయినట్లయితే నాకు నిద్రపట్టదు. అప్పుడే నాకు మనశ్శాంతిగా ఉంటుంది''అని అడిగాడు.

ప్రధానోపాధ్యాయుడు నిజాన్ని చెప్పాడు. అతని ఇంగ్లీష్ మాస్టారు ప్రభాకర్ సార్, తన జీతం నుంచి ఇంతకాలంపాటు, అతనికి, అతని చెల్లెలు చదువుకి ఖర్చు చేయసాగాడు. వెంటనే ఆయన దగ్గరకు వెళ్ళాడు. అధ్యాపకుల విశ్రాంతి గదిలో ఒంటరిగా కూర్చున్న ఆయన కాళ్ళపైబడి ప్రణమిల్లుతూ కన్నీటిపర్యంతమైపోయాడు. ఉన్నత చదువును చదువుకునేందుకు అవకాశం లభించిన విషయాన్ని చెప్పాడు. ''సార్! మాకోసం ఎందుకు ఇంతగా కష్టపడుతున్నారు?'' అని అడిగాడు. ''ప్లస్ 1 తరగతి మొదలవగానే నువ్వు కనబడకపోవడంతో విషయాన్ని అడిగాను. నువ్వు మానేసినట్లుగా చెప్పారు. చక్కగా చదువుతుండే విద్యార్థి యొక్క భవిష్యత్తు వ్యర్థమైపోతుందనే ఉద్దేశ్యంతో నాకు చేతనైనంత సాయాన్ని చేస్తున్నాను. ఇకపై నువ్వు




# ముందస్తు ఉదాహరణ అధ్యాపకుడు!


కష్టపడాల్సిన అవసరం లేదు. ప్రస్తుతం నీకు ఉపకారవేతనం (స్కాలర్ షిప్) లభిస్తుంది. ఒకవేళ అధిక ఖర్చులు ఎదురైతే నేను చూసుకుంటాను. నువ్వు చదువుపై మాత్రం నీ దృష్టిని కేంద్రీకరించు''అంటూ ఆశీర్వదించాడు.

సంవత్సరాలు గడిచిపోయాయి. చదువు ముగియగానే అతనికి జర్మనీలో ఉద్యోగం లభించింది. సంవత్సరానికి కొన్ని లక్షల రూపాయల జీతం. ఈ విషయాన్ని తల్లికి చెప్పేముందు, తన అధ్యాపకునికి చెప్పాడు. ''నేను సంపాయించడం మొదలుపెట్టగానే, మీకు ఏదైనా సాయం చేయాలని అనుకుంటున్నాను సార్. దయచేసి వద్దని చెప్పొద్దు''అంటూ నమస్కరించాడు. అతని మాటలను వినిన ప్రభాకర్ సార్ నవ్వుతూ, ''నేను ఎటువంటి ప్రతిఫలాన్ని ఆశించి ఈ సాయాన్ని చేయలేదు. బాగా సంపాయించి మీ అమ్మను బాగా చూసుకో. ఆమెకు విశ్రాంతిని కల్పించు. మీ చెల్లెలికి మంచి చదువును అందించు. ఇద్దరికీ మంచి జీవితాలను అందించేందుకు ప్రయత్నించు. నీ ఉద్యోగానికి తగినవిధంగా వసతిసౌకర్యాలను ఏర్పాటు చేసుకో. వీటన్నింటిని చేసి ముగించిన పిదప నీ చేతుల్లో అదనంగా డబ్బులు ఉంటాయి. నీలాగ తగినంత డబ్బులు లేక ఉన్నతవిద్యనుఅభ్యసించేందుకుకుదరనిపేదింటిపిల్లలకుతగినసాయాన్ని అందించు.నేనుచేసినసాయాన్నినువ్వుఆవిధంగాతిరిగిఅందించినట్లయితే, నేను అమితానందాన్ని పొందుతాను''అంటూ అతని భుజాలను తట్టాడు. 30 సంవత్సరాలు దాటినప్పటికీ ప్రభాకర్ సార్ పేరిట సాయాలను చేస్తూనేవున్నాడు ఆ విద్యార్థి.

మన పాఠశాల రోజులను పలు సంవత్సరాల పిదప గుర్తుచేసుకున్నట్లయితే, కొంతమంది పేరులు తప్ప, మిగతా విద్యార్థినివిద్యార్థుల పేరులు గుర్తుండవు. అయితే ఒక్కొక్క సంవత్సరం తన దగ్గర చదువుకున్న విద్యార్థిని విద్యార్థులు అంటూ వందలసంఖ్యలో వారి యొక్క పేర్లు జీవితపర్యంతం గుర్తుంచుకుంటుంటారు ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు.

అందరు ఉపాధ్యాయిని ఉపాధ్యాయులను విద్యార్థిని విద్యార్థులు జీవితపర్యంతం గుర్తుంచుకోవడం లేదు. తన తరగతిలోని విద్యార్థి ఏవిధంగా చదువుతున్నాడనే విషయాన్ని దాటి, అతను ఎక్కడ్నుంచి వస్తున్నాడు? ఎటువంటి పరిస్థితులను ఎదుర్కొని వస్తున్నాడనే విషయాలను కొంతమంది ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు గమనిస్తుంటారు. వారు తమ విద్యార్థిని విద్యార్థులను తమకంటే ఉన్నతమైన స్థాయికి తీసుకువెళుతుంటారు. అందుకే వారు నిరంతరం గౌరవాభిమానాలను అందుకుంటుంటారు. ఈవిధంగా ఎంతోమంది ముందస్తు ఉదాహరణ అధ్యాపకులను మనం చూస్తూనే వుంటాము. ●







# నమ్మకాన్ని నాటుతుండే ఉత్తమ అధ్యాపకుడు!



'ఈ వాక్యాన్ని మీరు చదువగలుగుతున్నారంటే, అందుకు మీ అధ్యాపకునికి కృతజ్ఞతలను తెలియజేయండి'అంటూ అమెరికాలో ఒక సామెత ఉన్నది. 'దీనిని మీరు పట్టించుకోవాలి'అంటూ మీ దృష్టిని వేరువైపుకు మళ్ళించకుండా ఈ ప్రపంచాన్ని అవగతం చేసుకోవడాన్ని నేర్పిస్తుండేవారే ఉత్తమ ఉపాధ్యాయులు. అదేవిధంగా మిమ్మల్ని మీరు ఆత్మపరిశీలన చేసుకుని, మిమ్మల్ని అర్థం చేసుకునేందుకు తగిన మార్గాలను చూపుతుంటారు. మన ప్రతిభపట్ల మనకే నమ్మకం లేని పరిస్థితులలో, వారు మాత్రం మనలను పూర్తిగా నమ్ముతుంటారు.

ఇందుకు తగిన ఉదాహరణ, లెస్ బ్రౌన్ జీవితంలో జరిగిన సంభవం. ప్రపంచ ప్రసిద్ధిచెందిన ఆత్మవిశ్వాస ప్రేరణాత్మక ఉపన్యాసకుడు లెస్ బ్రౌన్. ఆయన ఉపన్యాసాలను వినిన పలువురి జీవితాలలో గొప్ప మార్పులు ఏర్పడ్డాయి. ఈరోజు లక్షలలో సంపాయిస్తోన్న బిజీయైన ఉపన్యాసకునిగా పేరుప్రతిష్ఠలను పొందేడు.

అయితే ఆయన చిన్నప్పటి జీవితం దారుణమైనది. అమెరికాలో ఒక పేదకుటుంబంలో జన్మించాడు. సొంతిల్లు కూడ లేకపోవడంతో, ఒక పాడుబడిన కట్టడంలో ఆ కుటుంబం జీవించింది. పాఠశాలలో తను సరిగ్గా చదువలేకపోతుండేవాడు. 'సరిగ్గా చదువలేని బాలుడు'అనే ముద్ర అతనికి లభించింది. అతను, అతని సోదరుడు కవలపిల్లలు. అతని సోదరుడు పాఠశాలలో ప్రథమశ్రేణి మార్కులను పొందుతుంటాడు. ''తను ఎంత బాగా చదువుతున్నాడో చూడు. నువ్వూ వున్నావు, ఎందుకూ ప్రయోజనం లేదు''అంటూ తోటి విద్యార్థులు, అధ్యాపకులు అతడిని ఎగతాళి చేస్తుండేవారు. సాధారణంగా సరిగ్గా చదవని విద్యార్థులను పాఠశాలలో ఫెయిల్ చేస్తుంటారు. లెస్ బ్రౌన్ జీవితంలో ఆ సంభవం మరింత దారుణంగా జరిగింది. ఆరవ తరగతిలో చేరిన పిదప, 'ఈ తరగతిలో చదువుకునేందుకు తగిన

తెలివితేటలు నీకు లేవు' అంటూ మరలా అతడిని ఐదవ తరగతికి పంపించారు.

ఒకరోజు లెస్ బ్రౌన్ జీవితంలో ఒక మార్పు జరిగింది. తన తరగతి ముగియగానే సోదరుడిని ఇంటికి పిలుచుకెళ్ళేందుకు తన సోదరుడి తరగతి గది దగ్గరకు వెళ్ళాడు. అప్పుడు తమ్ముడి తరగతి గదిలో లెక్కలమాస్టారు గణితాన్ని బోధించసాగాడు. బ్లాక్‌బోర్డుపై ఒక లెక్కను వ్రాసి, ''దీనికి తగిన జవాబును వెదికేందుకు ఎవరైనా ఇక్కడకు రండి''అని పిలువసాగాడు. ఒక్క విద్యార్థి కూడ ముందుకు రాలేదు. గడప దగ్గర నిలబడిన లెస్ బ్రౌన్ వైపు చూసిన ఉపాధ్యాయుడు, ''నువ్వొచ్చి ఈ లెక్కకు సరైన జవాబును వెదుకు''అని పిలిచాడు. లెస్‌బ్రౌన్ సందిగ్ధతతో ''నావల్ల కుదరదు. నేను ఏమంతగా చదవలేని వాడిని''అని చెప్పగా, ఆ తరగతిగదిలోని విద్యార్థిని విద్యార్థులందరూ ఘొల్లుమని నవ్వారు.

అయితే ఆ ఉపాధ్యాయుడు నవ్వలేదు. లెస్ బ్రౌన్ దగ్గరకొచ్చి, అతని భుజాలను తడుతూ, ''ఇకమీదట ఈవిధంగా చెప్పవద్దు. నీ గురించిన ఇతరుల అభిప్రాయాలు ఎప్పుడు నిజం కాదు. నీ గురించి నువ్వు ఏమనుకుంటున్నావనేదే ప్రధానమైన విషయం''అని చెప్పాడు.

ఆరోజు నుంచి అతని జీవితం మారిపోయింది. ఆ అధ్యాపకుడు చెప్పిన విషయాన్ని అతను మరచిపోలేదు. అన్నివిధాలైన అడ్డంకులను, కష్టనష్టాలను దాటుకుని అతను పురోభివృద్ధిని సాధించాడు. తన జీవితానుభవాలతోనే ఉపన్యసిస్తూ, ప్రసిద్ధి చెందిన ప్రేరణాత్మక ఉపన్యాసకునిగా మారిపోయాడు. 'మీలో ఎంతో గొప్ప ప్రతిభ దాగున్నది. దానిని కనిపెట్టండి' అనేదే ఆయన ప్రసిద్ధ వాక్యం.

ఆప్యాయతానురాగాలను కురిపించే అత్యుత్తమ అధ్యాపకులు ఈ విధంగానే పలువురి విద్యార్థిని విద్యార్థుల జీవితాలను మార్చేస్తుంటారు. ఒక ఉత్తమ ఉపాధ్యాయునిలో కొన్ని ప్రత్యేకించిన గుణగణాలు ఖచ్చితంగా ఉంటాయనేది పరిశోధకుల అధ్యయన సారాంశం. అవి:

● 'అధ్యాపకుడు మనలను నమ్మడం లేదు. తల్లిదండ్రులు నమ్మడం లేదు. మన చుట్టూవున్న వారెవ్వరూ నమ్మడం లేదు'అనే వేదన పలువురు విద్యార్థిని విద్యార్థుల మనస్సులలో ఉంటుంది. తత్ఫలితంగా వారి యొక్క ఆత్మవిశ్వాసం తగ్గిపోతుంటుంది. అందువలన వారు పాఠశాలకు ఇష్టపూర్వకంగా రావడం లేదు. చక్కగా చదవడం లేదు. అయితే, అధ్యాపకులే వారి మనస్సులలో నమ్మకాన్ని బలపరుస్తుంటారు. 'ఈరోజు దీనిని నేర్చుకోండి'అనేవిధంగా ఒక్కొక్క పాఠాన్ని కొన్ని లక్ష్యాలతో చదువుకునే పద్ధతిని నేర్పిస్తుంటారు. విద్యార్థిని విద్యార్థులలో ఆ మార్పు పరీక్షలలో వ్యక్తమవుతున్నప్పుడు, పొగుడుతూ ఉత్సాహపరుస్తుంటారు.

● విద్యార్థిని విద్యార్థుల సహజమైన అభివృద్ధికి అధ్యాపకులే ప్రక్కబలంగా ఉంటుంటారు. ఒక్కొక్క తరగతిగా పైకెదుగుతున్నప్పుడు నేర్చుకునే ప్రతిభ కూడ బలపడుతుండాలి. జ్ఞానసంపద పెరుగుతుండాలి. భవిష్యత్తులో సాధించాల్సిన లక్ష్యాల దిశగా ఆ పయనం ఉంటుండాలి. అందుకు తగిన ఉత్తమమైన మార్గాన్ని అత్యుత్తమ ఉపాధ్యాయులే రూపొందిస్తుంటారు.

● ఒక ఉత్తమ ఉపాధ్యాయుడు తన తరగతి గదిని ప్రతిభావంతంగా నిర్వహిస్తుంటాడు. క్రమశిక్షణతో ప్రవర్తించే విద్యార్థిని విద్యార్థులను అభినందిస్తూ, కొంటెచేష్టలను చేస్తుండేవారిని అదుపులో పెడుతూ, క్రమశిక్షణ పాటించనివారిని దండిస్తూ, అందరిలో ఆసక్తిని రేకెత్తించేవిధంగా వారు పాఠాలను బోధిస్తుంటారు. విద్యార్థిని విద్యార్థుల యొక్క ఊహాశక్తి మెరుగుపడేవిధంగా వారి యొక్క బోధన ఉంటుంటుంది. చక్కగా అర్థమయ్యేవిధంగా పాఠాలను బోధిస్తూ, సరైన ఉదాహరణలను చెబుతూ, ఆ యా పాఠాలు విద్యార్థిని విద్యార్థుల మెదళ్ళలో బాగా గుర్తుండేవిధంగా పాఠాలను చెబుతుంటారు.

● అత్యుత్తమ ఉపాధ్యాయులు చక్కగా సిద్ధమై తరగతి గదికి వస్తుంటారు. ఈరోజు ఏ పాఠాన్ని చెప్పబోతున్నాము? అది సగటు విద్యార్థిని విద్యార్థులకు అర్థమయ్యేందుకు నేను ఏం చేయాలి? ఎలాంటి ప్రశ్నలను అడిగితే, వారికి చక్కగా అర్థమవుతుంది? బ్లాక్ బోర్డుపై ఏమేమి వ్రాయాలి? నోట్స్‌కు ఏ యే విషయాలను చెప్పాలి? హోంవర్క్‌గా దేనిని చేయమని చెప్పాలి? అంటూ అన్ని విషయాలను గురించి స్పష్టతతో అధ్యాపకులు తరగతికి చేరుకుంటుంటారు.

● ఒక అత్యుత్తమ ఉపాధ్యాయుడు, తన విద్యార్థిని విద్యార్థుల నుండి మంచి ఫలితాలను ఎక్కువగా ఎదురుచూస్తుంటాడు. 100 మార్కులను పొందాల్సిన విద్యార్థి 95 మార్కులను పొందినట్లయితే తృప్తి చెందడు. సాధారణ విషయాలను ఆయన పొగడటమనేది జరుగదు. 'ఎలాగైనాసరే, ఒక గొప్ప సాధనను చేసి, మన మాస్టారుగారి అభినందనలను పొందాలనే ఆత్రుత విద్యార్థిని విద్యార్థుల మనస్సులలో తలెత్తేవిధంగా ఆయన కార్యాచరణ ఉంటుంటుంది.

● ఒక ఉత్తమ ఉపాధ్యాయుడు, తోటి ఉపాధ్యాయిని ఉపాధ్యాయులను చూస్తూ తన యొక్క ప్రతిభాపాటవాలను అభివృద్ధి పరుచుకుంటుంటాడు. తనకు తానే ఎన్నెన్నో ప్రశ్నలను సంధించుకుంటుంటాడు. 'నేను దీనిని ఎందుకు చేస్తున్నాను? దీనివలన ఎటువంటి ఫలితాలు ఎదురవుతుంటాయి? నా విద్యార్థిని విద్యార్థుల అవసరాలను ఇంకా అత్యుత్తమంగా నెరవేర్చేందుకు ఏమేమి చేయాలి?' అంటూ ప్రశ్నలను సంధించుకుంటూ తను బోధించే పద్ధతిని మరింతగా అభివృద్ధి పరుచుకుంటుంటాడు.

● ఒక ఉత్తమ అధ్యాపకుని బోధన పద్ధతి భావోద్వేగంగా ఉంటుంటుంది. విద్యార్థిని విద్యార్థులతో మాట్లాడుతూ, నవ్వుతూ, కఠినమైన పాఠాన్ని కూడ సులభంగా జీవితపు అనుభవాలను ఉదాహరణలుగా ప్రస్తావిస్తూ వివరించి, అవసరమైనప్పుడు ప్రాక్టికల్ విషయాలను చేసి చూపిస్తూ, బోధన చేస్తుంటాడు. ఆయన రాకకోసం విద్యార్థిని విద్యార్థులు ఆసక్తితో ఎదురుచూస్తుంటారు. ●

# మీరు రూపొందించినది ఏమిటి?

ఒక పాఠశాలలో ఒకే తరగతిలో చదువుకున్న స్నేహితులు 20 సంవత్సరాల తరువాత కలుసుకున్నారు. వారిలో పలువురు పారిశ్రామికవేత్తలుగా ఉండగా, కొంతమంది పలు సంస్థలలో ఉన్నతాధికారులుగా ఉన్నారు. వారిలో ఒకే ఒకతను మాత్రం, తాము చదువుకున్న అదే పాఠశాలలో ఉపాధ్యాయునిగా విధులను నిర్వహిస్తున్నాడు. సొంతూరులోనే ఎటువంటి పురోగతి లేకుండా ఉన్నాడని అతడిని చూసిన పలువురు భావించారు.

ఒక స్నేహితుడు అతడిని ఎగతాళి చేశాడు. ''మన స్నేహితులను చూడు, నేను ఒక పారిశ్రామికవేత్తగా ఇంటికి అవసరమయ్యే సామాన్లను ఉత్పత్తి చేస్తున్నాను. అతను గనిని యంత్రాలను ఉత్పత్తి చేస్తున్నాడు. ఇతను కుట్టుమిషన్లను తయారుచేస్తున్నాడు. ఇంకొక తను కార్లకు తగిన ఉపకరణాలను ఉత్పత్తి చేస్తున్నాడు. నిజం చెప్పు, నీకు ఉపయోగ పడేవిధంగా నువ్వేమి రూపొందించావో చెప్పు?'' అంటూ అతను ప్రశ్నించగా, ప్రక్కనున్న స్నేహితులందరూ ఆ ఉపాధ్యాయునివైపు చూస్తూ హేళనగా నవ్వసాగారు.



''నేను ఏమి చేస్తున్నాననే విషయాన్ని తెలుసుకోవాలనుకుంటున్నారా? నేను, పిల్లలు ప్రశ్నించేవిధంగా చేస్తున్నాను. వారు వ్రాసేవిధంగా, చదివేవిధంగా చేస్తున్నాను. గణితం, సామాన్యశాస్త్రం అంటూ అన్నింటిని నేర్పిస్తున్నాను. వారి యొక్క ప్రతిభను వారికి అవగతం చేస్తున్నాను. నిరంతరకృషి చేసేవిధంగా ప్రోత్సహిస్తున్నాను. చక్కగా చేసినప్పుడు గర్వించే విధంగా, తప్పులు చేసినప్పుడు మన్నించమని అడగడాన్ని అలవాటు చేశాను. ఈ పాఠశాలలో చదువుకున్న మీరందరూ అన్ని రంగాలలో ఉన్నతస్థానాలను అందుకున్నారు కదా! మీకంటే అత్యుత్తమమైన భవిష్యసాధకులుగా వారు అభివృద్ధి చెందుతారు. మీరు ఏవేవో రూపొందిస్తున్నారు. అయితే నేను మార్పును రూపొందిస్తున్నాను'' అంటూ ఆ ఉపాధ్యాయుడు ముగించడంతో, స్నేహితులందరూ అతడిని మన్నించమని అభ్యర్థించారు.

# విభిన్నతను అవగతం చేసుకోవాలి!



చదువు యొక్క కేంద్రబిందువులు ఉపాధ్యాయులే. ఒక తరగతిలో 30 నుంచి 40 మంది విద్యార్థిని విద్యార్థులు ఉంటుంటారు. వారిలో ప్రతిఒక్కరూ విభిన్నమైన గుణగణాలను కలిగివుంటుంటారు. ఒక్కొక్కరి ప్రత్యేకతలను అవగతం చేసుకుని, వారితో విడివిడిగా అనుబంధాన్ని పెంచుకోగల ప్రతిభ ఉపాధ్యాయులకే కావాలి. ఒక్కొక్క విద్యార్థిని విద్యార్థి వేర్వేరువిధంగా పాఠాలను అర్థం చేసుకుంటుంటారు. చివరి బెంచీ విద్యార్థులకు పాఠాన్ని అవగతం చేయడమే ఉపాధ్యాయుల విజయం.

విద్యార్థిని విద్యార్థులలో కొంతమంది ఆసక్తితో వస్తుంటారు; కొంతమంది 'వేరే దారిలేదు' అనే విరక్తిభావనతో వస్తుంటారు; కొంతమంది 'మనకు చదువు తలకెక్కడం లేదు' అనే విసుగుతో వస్తుంటారు; కొంతమంది తల్లిదండ్రులు పెడుతుండే ఒత్తిడి వలన వస్తుంటారు; మరికొంతమంది 'మనం మంచి మార్కులను ఎందుకు పొందలేక పోతున్నాం?' అనే సందిగ్ధతతో వస్తుంటారు. వీళ్ళందరూ ఒకే తరగతి గదిలో ఉంటుంటారు. వీరందరికీ సంతోషకరమైన తరగతి గది అనుభవాన్ని ఒక ఉపాధ్యాయిని ఉపాధ్యాయుడే అందించగలిగితే, అందరినీ చదువుపట్ల ఆసక్తిలవారిగా మార్చగలిగితే, వారే ప్రియమైన ఉపాధ్యాయులు.

## అండదండగా ఉండాలి!



క్రింద పడటానికీ, కృంగిపోవడానికీ మధ్య తేడాలను విద్యార్థిని విద్యార్థులకు - ఉపాధ్యాయిని ఉపాధ్యాయులే అవగతం చేయగలరు. కృంగిపోతుండేవారు బయట పడటం కష్టం. అయితే క్రిందపడినవారు వెనువెంటనే లేచి నిలబడవచ్చు. అందుకనే ప్రియమైన ఉపాధ్యాయిని ఉపాధ్యాయులలో ఏ ఒక్కరూ విద్యార్థిని విద్యార్థులను ఓడిపోయినవారుగా భావించడం లేదు. పరీక్షలలో మార్కులు తగ్గడాన్ని, ఉత్తీర్ణులు కాలేకపోవడాన్ని, వారు అదొక 'వెనుకడుగు' అనే చెబుతుంటారు. కాబట్టి దీనినుంచి విద్యార్థిని విద్యార్థులు బయటపడగలఏరని నమ్ముతుంటారు. పరుగుపందెంలో ఒక క్రీడాకారుడు పొరపాటున క్రిందపడితే, ఎవరో ఒకరు అతని చేయిని పట్టుకుని పైకి లేపి, మరలా పరుగులు పెట్టేవిధంగా చేయవచ్చు. ప్రియమైన ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు ఈ పనిని చేస్తున్నారు. అర్థంగాని విషయాలను విడమరచి చెబుతూ, వారికి జ్ఞానసంపదను అందిస్తూ, వారు ఉత్తీర్ణులయ్యేవిధంగా చేస్తున్నారు.

## వెదుకుతూ కనిపెట్టనీయండి!

ఫోటోగ్రఫిలో ఒక ప్రాథమిక నియమం ఉన్నది. మీరు కొత్తగా ఒక ప్రదేశానికి విహారయాత్రకు వెళ్తున్నారు. మీరు అక్కడకు చేరుకోగానే కెమెరాను చేతిలో పట్టుకుని ఛాయాచిత్రాలను తీయడాన్ని మొదలుపెట్టినట్లయితే, ఆ ప్రదేశాన్ని చూస్తూ మీరు ఆనందించ లేరు. అక్కడున్న అందమైన, అపూర్వమైన విషయాలు, ఆశ్చర్యకరమైన విషయాలను మీరు ఆస్వాదించడమనేది జరుగదు. మీరు కెమెరా యొక్క లెన్స్ ద్వారా చిన్న చిన్న దృశ్యాలను మాత్రమే చూసి, వెనక్కి రావడం జరుగుతుంటుంది. మీ కళ్ళతో ఎటువంటి అద్భుతాలను చూడటమనేది జరుగదు. ఫోటోగ్రఫి నియమం ఏమిటంటే, ప్రప్రథమంగా అన్ని ప్రదేశాలను చూడాలి. ఏది మీకు అత్యుత్తమంగా, అందంగా అనిపిస్తుంటుందో, దానిని మాత్రమే ఫోటో తీయాలి.

చదువు విషయంలో కూడ ఇలాగే ఉంటుంది. తల్లిదండ్రులో, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులో, 'ఇదే నీకు తగినది' అంటూ విద్యార్థిని విద్యార్థులను ఒత్తిడికి గురిచేయకూడదు. అది వారి యొక్క భవిష్య జీవితం. అన్నింటినీ చూస్తూ వారు నేర్చుకోనీయండి. తమకు దేనిపట్ల ఆసక్తి అనే విషయాన్ని వారే గ్రహించనీయండి. పిల్లల ప్రతిభాపాటవాలను గ్రహించిన ప్రియమైన ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, వారి యొక్క భవిష్యత్తును అంచనా వేసి, ముందుకు నడిపిస్తుంటారు.

## దారి చూపించే వెలుగు!





విద్యార్థిని విద్యార్థులు పాఠశాలల్లోనే ఎక్కువ సమయాన్ని గడుపుతుంటారు. అందువల్లనే ఒక్కొక్క విద్యార్థిని విద్యార్థి యొక్క ప్రతిభాపాటవాలను గురించి తల్లి దండ్రులకంటే, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులే గ్రహిస్తుంటారు. కాబట్టి ఒక ప్రియమైన ఉపాధ్యాయుడు, తన విద్యార్థిని విద్యార్థుల ప్రతిభాపాటవాలను అంచనా వేయడ మనేది జరుగదు. 'ఒక్కొక్క చిన్నారికి ఒక ప్రత్యేకత ఉంటుంది. ఆ చిన్నారి ఏదో ఒక సాధన చేసేందుకే జన్మించింది' అంటూ ఆయన విశ్వసిస్తుంటాడు.

జీవితంలో ఒక్కొక్కరూ అందుకునే విజయాలకు, వారి యొక్క ఉపాధ్యాయిని ఉపాధ్యాయులే ఏదో ఒకవిధంగా కారణకర్తలుగా ఉంటుంటారు. క్లిష్ట పరిస్థితుల నుంచి బయటపడేందుకైన ప్రోత్సాహాన్ని ఉపాధ్యాయిని ఉపాధ్యాయులే అందిస్తుం టారు. దిక్కూ దిశ తెలియని చీకట్లో, మార్గనిర్దేశం చేస్తుండే కాంతిగా వారే ఉంటుం టారు. ఎదుట కనబడుతోన్న ఎన్నెన్నో మార్గాలలో ఏది ఉత్తమమైనదనే విషయం తెలియక ఒక విద్యార్థి సందిగ్ధతతో నిలబడిపోయినప్పుడు, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులే సరైన మార్గాన్ని చూపిస్తుంటారు.

# గురువును కీర్తించే సూక్తులు!

- పిల్లల మెదళ్లలో చదువును చొప్పించే అదేసమయంలో, వారి హృదయాలను వికసింపజేయడం ఉపాధ్యాయుల బాధ్యత.
- ఒక ఉత్తమ ఉపాధ్యాయుడు పిల్లల మనస్సులలో నమ్మకాన్ని నాటుతుంటారు. కల్పనాశక్తిని ప్రోత్సహిస్తుంటారు. జ్ఞాన సంపదను ఇష్టపడి పొందేవిధంగా చేస్తుంటారు.
- జ్ఞానసంపద, మంచి పద్ధతులను అందించడమే విద్య యొక్క నిజమైన లక్ష్యం.
- విద్యార్థిని విద్యార్థులకు తగిన మర్యాద లభిస్తుండే తరగతి గదులలోనే చక్కగా చదువు కొనసాగుతుంటుంది.
- ఒక్కొక్క చిన్నారి కల్పనాయుతంగా ఒక మానసిక కోటను రూపొందించుకుని, దానిని నిజం చేసేందుకు తగిన బలాన్ని పొందడం జరిగిందనే విషయాన్ని అవగతం చేయువారే అత్యుత్తమ అధ్యాపకుడు.
- చదువు అనేది ఒక ఖాళీపాత్రను నీటితో నింపివేయడం వంటిది కాదు; ఒక దీపాన్ని అగ్నితో ప్రకాశింపజేయడం.
- బుద్ధిశాలి ఉపాధ్యాయులు అభినందించబడుతుంటారు. కానీ, మానవత్వంగల ఉపాధ్యాయులనే విద్యార్థిని విద్యార్థులు ఎప్పుడూ కృతజ్ఞత భావనతో గుర్తుచేసుకుంటుంటారు.
- ఉపాధ్యాయవృత్తే, మిగతా అన్నివిధాలైన వృత్తులను చేసే వారిని రూపుదిద్దుతుండే పవిత్రమైన సేవతో కూడిన వృత్తి.
- ఒక విషయాన్ని గురించి తెలుసుకున్నవారు, దానిని చేయ డాన్ని ప్రారంభిస్తుంటారు. అర్థం చేసుకున్నవారు, ఉపాధ్యా యులుగా మారిపోయి బోధన చేస్తుంటారు.
- సగటు అధ్యాపకుడు పాఠం చెబుతుంటాడు, మంచి అధ్యా పకుడు వివరిస్తుంటాడు, ఉత్తమ అధ్యాపకుడు దానిని చేసి చూపించి, వివరిస్తుంటాడు. అత్యున్నతమైన అధ్యాపకుడు దానిని విద్యార్థిని విద్యార్థుల మనస్సులలో నాటుతుంటాడు.
- జీవితం అనే బ్లాక్‌బోర్డుపై ఒక అధ్యాపకుడు వ్రాస్తూ ఉండే విషయాలను ఏ కాలములోనైనా చెరిపి వేసేందుకు కుదరని పని.
- నేర్పిస్తూ ఉండే అధ్యాపకుడు, ఎట్టి పరిస్థితులలో నేర్చుకోవడాన్ని నిలిపివేయ లేడన్నది నిజం.
- బాల్యప్రాయానికిచెందినపాఠశాలజ్ఞాపకాలలోమునిగిపోతున్న ప్పుడు, ఏవిధంగా నేర్చుకున్నామనే విషయం గుర్తుకు రాదు. అయితే ఎవరు నేర్పించారనే విషయాన్ని మరువలేము. ఉపా ధ్యాయిని ఉపాధ్యాయులను కీర్తించుదాం.
- ఒక మంచి ఉపాధ్యాయుడు మైనపువత్తి వంటివారు. తను కరిగి పోతూ, తరువాతి తరాలకు వెలుగును అందిస్తుంటారు.
- ఒక విద్యార్థి చేతులను పట్టుకుని, మనస్సును విప్పి, హృదయ పూర్వకంగా మాట్లాడుతుండేవారే ప్రియమైన ఉపాధ్యాయుడు.
- వేయిన్నొక్కరోజులు చదువులో మునిగిపోవడం కంటే, ఉత్తమ ఉపాధ్యాయుని దగ్గర ఒకరోజు శిక్షణను పొందడం ఉత్తమం.
- హోంవర్క్‌ను దాటుకుని, ఈరోజు ఇంటికి వెళ్ళగానే ఆలోచిం చేందుకు ఏదో ఒక విషయాన్ని నేర్పిస్తుండేవారే అత్యుత్తమ ఉపాధ్యాయుడు.
- అత్యుత్తమ ఉపాధ్యాయులు హృదయపూర్వకంగా పాఠాలను బోధిస్తుంటారు. కేవలం పాఠ్యపుస్తకాల నుంచి మాత్రమే కాదు.
- సరైన జవాబులను చెప్పడంకంటే, సరైన ప్రశ్నలను అడుగుతూ నేర్చుకునేందుకు దారి చూపేవారే అత్యుత్తమ ఉపాధ్యాయుడు.
- మిగతా వృత్తులు అన్నింటికంటే, ఉపాధ్యాయ వృత్తి, భవిష్య తరాలకోసం పెట్టుబడి పెడుతుంటుంది.
- లెక్కించడాన్ని నేర్పించడం ఉత్తమం. అయితే, పిల్లలు దేనిని లెక్కించాలంటూ నేర్పించడమే దానికంటే అత్యుత్తమం.
- ఒక ఉపాధ్యాయుడు నేర్పించిన పాఠం కాలగమనములో కరిగిపోదు. అది ఎప్పుడు, ఎక్కడ తగిన ఫలితాన్ని అందిస్తుం దనే విషయాన్ని లెక్కించేందుకు కుదరదు.
- ఒక చిన్నారి యొక్క మనస్సు, జీవితపర్యంతం బలంగా ఉండే విధంగా బలపరచడమే ఉత్తమ ఉపాధ్యాయుని బాధ్యత.
- ఒక విద్యార్థి విద్యార్థినిలో దాగివున్న ప్రతిభాపాటవాలను పరిపూర్ణంగా బహిర్గతమయ్యే విధంగా చేయగల శక్తి కలిగిన వారు, ఉత్తమ ఉపాధ్యాయులు.
- నేటికాలపు పిల్లలకు నిన్నటి పాత కథలను మాత్రమే బోధిస్తున్నట్లయితే, వారి యొక్క భవిష్య కాలాన్ని మనం అపహరించినట్లని పెద్దల వాక్కు.




RAMRAJ
ACHARYA®
PANCHAKACHAM DHOTIS • KURTA
True Spiritual
Strength Reflected
In Simplicity
Available at Ramraj Showrooms And All Leading Textile Shops


RAMRAJ
mrithu
TOWELS
SOFT LIKE
Foam
MRITHU PREMIUM
BATH TOWELS
STORE LOCATION
BAMBOO TOWELS
SIGNATURE TOWELS
TERRY TOWELS
STRIPED & CHECKERED TOWELS
SUPER SOFT & SUPER ABSORBENT
Available at Ramraj Showrooms and All Leading Textile Shops


Kokhila®
WOMEN'S INNERWEARS
BY
RAMRAJ®


RAMRAJ ©
LITTLE STARS ®
KIDS DHOTIS • SHIRTS

మీ ఇంటికే రావలెనా?
రావాలనుకుంటున్నారా?

# తేటతెలుపు

## చందాదారులుగా మారిపోండి!



'ఉన్నతమైన భావనలు ప్రపంచవ్యాప్తంగా వ్యాపించాలి' అనే గొప్ప లక్ష్యంతో అత్యంత విలువైన వ్యాసాలను వరుసక్రమంలో ప్రచురిస్తోంది తేటతెలుపు. ఈ మాసపత్రిక ప్రతి ఒక్క కుటుంబంలో భద్రంగా పెట్టుకునే బొక్కసంలాగ విరాజిల్లుతోంది.

**ఒక సంవత్సర చందా రూ.200**
**రెండు సంవత్సరాల చందా రూ.380**

చెక్కు/డిమాండ్ డ్రాఫ్ట్ ద్వారా పంపించవచ్చు **VENMAII** అనే పేరిట చెక్కు/డి.డి పంపించవచ్చు. వెనుక మీ పేరు, చిరునామాను వ్రాయండి.

లేక

VENMAII అనే బ్యాంకు ఖాతాకు (A/C No : 1809135000000299, Karur Vysya Bank, Tirupur SR Nagar Branch - IFSC : KVBL0001809) డబ్బును చెల్లించి, దాని యొక్క నకలు ప్రతిని ఫారంతో పాటు పంపించాలి.

- మనియార్డర్లు స్వీకరించబడవు.
- రామ్‌రాజ్ షోరూములన్నింటిలో మీ చందాలను చెల్లించవచ్చు.

**VENMAII**
10, Sengunthapuram, Mangalam Road, Tirupur-641604.
email: venmaii@ramrajcotton.net

**చందాలను చెల్లించేందుకు, తేటతెలుపు పత్రికలను మొత్తంగా కొనుక్కునేందుకు సంప్రదించండి :**
**ఫోన్ :**
**0421–4304106, 98422 74137**

## ఒకే నిముషంలో తేటతెలుపు చందాదారులుగా మారిపోవచ్చు!

మీ చందాను PhonePe G Pay
Net transfer ద్వారా చెల్లించండి.

UPI పరివర్తన ద్వారా మొబైల్ ఫోన్ ద్వారా వెన్‌మై బ్యాంకు ఖాతాకు చందా మొత్తాన్ని చెల్లించవచ్చు. వెన్‌మై UPI id: kvbupiqr.75626@ kvb

Bharat QR code సౌకర్యము ఉన్న మొబైల్ బ్యాంకింగ్ యాప్ ఉన్నవారు, అందులో ఇక్కడ ఉన్న వెన్‌మై బ్యాంక్ ఖాతా QR code - ను స్కేన్ చేసి చందా చెల్లించవచ్చు.

డబ్బు చెల్లించినందుకుగాను బ్యాంకు సమాచారాన్ని Forward చేయండి. దానితోపాటూ మీ యొక్క పూర్తి చిరునామాను, మీ చరవాణి ద్వారా వాట్సాప్ చేయండి. చరవాణి సంఖ్య : 98422 74137

**బ్యాంకు ఖాతా వివరాలు : Venmaii**
**A/C No: 1809135000000299**
**Karur Vysya Bank,Tirupur SR Nagar Branch**
**IFSC Code: KVBL0001809.**



## విద్యార్థి/విద్యార్థినులకు ప్రత్యేక తగ్గింపు

(6 వ తరగతికి పైగా చదువుతున్న విద్యార్థినీ విద్యార్థులకు ఈ తగ్గింపు అందించబడుతోంది. చందాను చెల్లిస్తున్నప్పుడు విద్యార్థినీవిద్యార్థుల గుర్తింపు అట్ట యొక్క నకలు ప్రతిని జతచేసి పంపించాలి).

ఒక సంవత్సర చందా : రూ. ~~200~~ రూ.125 మాత్రమే.
రెండు సంవత్సరాల చందా : రూ. ~~380~~ రూ.250 మాత్రమే.



## సీనియర్ సిటిజన్స్‌కు ప్రత్యేక తగ్గింపు


(60 యేళ్ళు పైబడినవారికి ఈ తగ్గింపు అందించబడుతోంది. పుట్టినతేదికి సంబంధించిన తగిన ఆధారంతో కూడిన నకలు ప్రతిని జత చేసి పంపించాలి).

ఒక సంవత్సర చందా : రూ. ~~200~~ రూ.125 మాత్రమే.
రెండు సంవత్సరాల చందా : రూ. ~~380~~ రూ.250 మాత్రమే.

రామ్‌రాజ్ షోరూములలో రూ.10,000 లకు పైగా దుస్తులను కొనుక్కునేవారికి
**ఒక సంవత్సర చందా బహుమతిగా అందించబడుతుంది.**

‘పరీక్ష ఫలితాలకోసం ఎదురుచూస్తుండే విద్యార్థిని విద్యార్థులు ఒక ప్రెషర్ కుక్కర్‌లోనున్న ఆహార పదార్థంలాగ ఒత్తిడికి లోనవుతూ అవస్థలు పడు తుంటారు’ మానసిక శాస్త్రవేత్తలు యొక్క వేదనాభరితమైన అభిప్రాయం. ఒక విద్యార్థి యొక్క భవిష్యత్తును తీర్మానించే ముఖ్యమైన పరీక్షగా ప్లస్ 2 పరీక్ష భావించ బడుతోంది. ఉన్నత విద్యకోసం ద్వారాన్ని తెరుస్తుండే ఈ పరీక్షలో ఫెయిల్ అయి నట్లయితే, మార్కులు తక్కువగా పొందినట్లయితే, భవిష్యత్తు చీకటిగా మారి పోతుందని పలువురు వేదనపడుతుంటారు.

# తరగతి గదిని దాటి అధ్యాపకులు!



పరీక్షలు, పరీక్షాఫలితాలు అత్యంత ముఖ్యమైనవి. అయితే అవి ఎదురుచూసిన విధముగా లేనప్పుడు, అంతటితో జీవితం ముగిసిపోయినట్లుగా అర్థం కాదు. పరీక్ష ఫలితాలే మన భవిష్యత్తును ఆశావహంగా మార్చే స్తుంటాయి. నిరాశావహ భావనలను కూడ కలుగజేస్తుం టాయి. అయితే, వాటిని దాటుకుని మనం తీసుకునే నిర్ణయాలే మన భవిష్యత్తును తీర్మానించే విధముగా ఉండాలి. ఈ విషయంలో స్పష్టత ఉండాలి.

ఎవరో ఒకరు పరీక్షలలో ఫెయిల్ అయినట్లుగా అను కుందాం. అందుకు పలువిధాలైన కారణాలు ఉండ వచ్చు. పరీక్షను వ్రాస్తుండే రోజు, అతనికి ఏదైనా అనా రోగ్య సమస్య ఎదురైవుండొచ్చు. అకస్మాత్తుగా ఏదైనా ప్రమాదం జరిగివుండొచ్చు. ఆరోజు పరీక్షను చక్కగా వ్రాయగల మానసికస్థితి అతనికి లేకుండా ఉండొచ్చు. సంవత్సరపర్యంతం చక్కగా చదివిన అతనికి, పరీక్ష లకు ముందురోజులో సరిగ్గా చదువలేని స్థాయికి ఏవైనా బాధింపులు ఏర్పడివుండొచ్చు. లేకపోతే ఒక్కొక్క పాఠ ములో అతను చదవకుండా వదిలేసిన భాగాలకు సంబంధించిన ప్రశ్నలే ఆ యా ప్రశ్నాపత్రాలలో ఉండి వుండొచ్చు. కాబట్టి ఈ నిర్ణయం అనేది అతను ఏవిధంగా వ్రాస్తున్నాడనే విషయానికి సంబంధించినదే. ఆ తద నంతరం అతను ఏవిధంగా మారుతున్నాడనే విషయం, అతను తీసుకునే నిర్ణయానికి తగినవిధంగా ఉంటుంది. ఆ విధమైన నిర్ణయం ముఖ్యమైనది.

ఎక్కడ తప్పు జరిగిందనే విషయాన్ని అవగతం చేసుకుని, ఆ తరువాత ఎలాంటి తప్పులు జరుగకుండా చక్కగా చేయడమే సరైన పద్ధతి.

ప్రపంచస్థాయిలో విద్యాసంస్థలలో ప్రసిద్ధి చెందిన ఒక వీడియో ఉన్నది. అందులో పబ్లిక్ పరీక్షలను వ్రాసేందుకు సిద్ధంగానున్న విద్యార్థిని విద్యార్థులకు క్లాస్ టీచర్ హితబోధ చేస్తోంది. ‘‘మీ జీవితంలో అత్యంత ముఖ్యమైన పరీక్షను వ్రాయబోతున్నారు. ఈ పరీక్షే భవిష్యత్తులో మీరు ఏవిధంగా పురోగమిస్తారనే విషయాన్ని తీర్మానిస్తుంటుంది. ఈ పరీక్షలో మీరు పొందే మార్కులే, మీరు ఏ కళాశాలలో లేక విశ్వవిద్యాలయంలో చేరి ఉన్నత చదువును చదువబోతున్నారనే విషయాన్ని తీర్మానిస్తుంటుంది. మీకు భవిష్యత్తులో ఎటువంటి ఉద్యోగం లభించబోతోందనే విషయాన్ని ఆ చదువే తీర్మానిస్తుంటుంది. కాబట్టి ఈ పరీక్షలు జీవితములో ముఖ్యమైనవనే భావనతో వ్రాయండి. మీ జీవితాన్ని

తీర్మానించే పరీక్ష ఇదే...''అంటూ క్లాస్ టీచర్ చెబుతున్నప్పుడే ఎవరో ఒకరు తరగతి గదిలోకి ప్రవేశించాడు. టీచర్‌కు, విద్యార్థిని విద్యార్థులకు అమితమైన ఆశ్చర్యం.

''క్షమించండి మిస్! సింగపూర్‌లోని ఒక పాఠశాల అధ్యక్షులు, తమ విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులకు వ్రాసిన ఉత్తరాన్ని నేను చదువబోతున్నాను. దానిని తల్లిదండ్రులు, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు ఖచ్చితంగా అర్థం చేసుకోవాలి. పిల్లలూ అవగతం చేసుకోవాలి. ఆ ఉత్తరాన్ని చదువుతాను, వినండి...

ప్రియమైన తల్లిదండ్రులారా! మీ పిల్లల పరీక్షలను గురించి తలుచుకుంటూ మీరు ఆందోళనలో ఉంటుంటారు. వాళ్ళు చక్కగా పరీక్షలను వ్రాయాలని దైవప్రార్థనలను చేస్తుంటారు.

ఒక విషయాన్ని జ్ఞాపకం పెట్టుకోండి. పరీక్షలు వ్రాస్తుండే విద్యార్థిని విద్యార్థులలో ఒక అత్యుత్తమ చిత్రకారుడు ఉండొచ్చు. అతను తన ప్రత్యేకతను అర్థం చేసుకునేందుకు శ్రమపడవచ్చు. భవిష్యత్తులో ఒక పారిశ్రామికవేత్తగా అభివృద్ధి చెందేందుకు తగిన ప్రతిభగల ఒక విద్యార్థి ఉండొచ్చు. అతను ఆంగ్లసాహిత్యాన్ని, సామాజిక పోకడలను అలక్ష్యం చేయవచ్చు. ఒక సంగీత కళాకారుడు ఉండొచ్చు. అతనికి రసాయనశాస్త్రంలో మంచి మార్కుల ఆవశ్యకత లేకపోవచ్చు. ఒక అత్యుత్తమ క్రీడాకారుడు ఉండొచ్చు. అతనికి జీవ శాస్త్రంకంటే శారీరక వ్యాయామమే అత్యంతావశ్యకం. సాహిత్యం పట్ల అభిరుచి కలిగిన ఒక విద్యార్థి ఉండొచ్చు. అతనికి రసాయన శాస్త్రం పట్ల ఏమంతగా ఆసక్తి ఉండకపోవచ్చు.

మీ చిన్నారి ఎక్కువ మార్కులను పొందినట్లయితే గర్వించండి. సంతోషించండి. వేడుకచేసుకోండి. తక్కువ మార్కులను పొందినట్లయితే, వారి యొక్క ఆత్మవిశ్వాసాన్ని, మర్యాదను ధ్వంసం చేసే పనిలోకి దిగవద్దు. ఒక పరీక్షలోని మార్కులను పెట్టుకుని, మీ యొక్క చిన్నారిని అంచనా వేయకూడదు. వారు ఇంతకంటే అత్యుత్తమ విషయాలను జీవితంలో సాధించవచ్చు. మీ పిల్లలపట్ల మీ యొక్క ప్రేమాభిమానాలు, ఈ మార్కుల వలన ఏమాత్రం తగ్గిపోవడమనేది జరుగకూడదు.

ఈవిధంగా మీరు ప్రవర్తించినట్లయితే, భవిష్యత్తులో మీ పిల్లలు ఈ ప్రపంచాన్ని జయించడాన్ని మీ కనులారా చూడగలిగే అదృష్టం మీకు లభిస్తుంది. ఒక పరీక్షో, అందులో అందులో అందుకునే తక్కువ మార్కులో, మీ పిల్లల యొక్క కలలను ధ్వంసం చేయలేవు. వారి యొక్క ప్రతిభను అడ్డుకోలేవు. ఈ ప్రపంచంలో వైద్యులు, ఇంజినీర్లు మాత్రమే సంతోషానందాలతో ఉంటున్నారని అనుకోవద్దు.

ఆ ఉత్తరం చెప్పే విషయం ఇదే. పరీక్షలు ముఖ్యమైనవే. కానీ, జీవితంలో అవి మాత్రమే ప్రధానం కాదు. మార్కులు అత్యంతావశ్యకమే. కానీ, అవి మాత్రమే మీ భవిష్యత్తును తీర్మానించడం లేదు. ఒక పరీక్ష మీ భవిష్యత్తును తీర్మానించేవిధంగా చేయవద్దు.



'ఇదే విజయం'అంటూ ఇతరుల కొలబద్దలతో మిమ్మల్ని మీరు కొలుచుకుంటుండటం తగదు''అంటూ ఆయన చెప్పడం ద్వారా వీడియో ముగుస్తుంది.

పరీక్ష ఫలితాలను ఒక ప్రత్యేకించిన కాలం వరకే మనం పట్టించుకుంటుంటాము. బాగా ఆలోచించినట్లయితే, ఆ విషయం మనకు అవగతమవుతుంటుంది. కళాశాలలో చేరుతున్నప్పుడే ప్లస్ 2 మార్కులు మనకు ప్రధానంగా ఉంటుంటాయి. ఒకటి రెండు సంవత్సరాలలో ఆ మార్కులను గురించి మరచిపోతుంటాము. ఉద్యోగంలో చేరేంతవరకే కళాశాల మార్కులు మనకు అవసరమవుతుంటాయి. ఆ తరువాత ఆ మార్కులు మనకు ఉపయోగపడవు. ఆ ఉద్యోగాన్ని ఏవిధంగా చేస్తున్నామనే విషయాన్ని అనుసరించే మన భవిష్యత్తు తీర్మానించబడుతుంటుంది.

మార్కులను దాటి, మనం పొందే జ్ఞానసంపదే జీవితపర్యంతం మనకు ఉపయోగపడుతుంటుంది. గూగుల్ సంస్థ యొక్క ప్రధాన కార్యనిర్వహణ అధికారి సుందర్ పిచ్చయ్ గురించి మీకు తెలుసు. తను ప్లస్ 2 పరీక్షలలో 75 శాతం మార్కులను మాత్రమే పొందేడు. తనతోపాటు చదివిన ఇంకొక విద్యార్థి 96 శాతం మార్కులను పొందేడు. సుందర్ పిచ్చయ్‌లాగానే అతను కూడ గూగుల్ సంస్థలో ఉద్యోగం చేస్తున్నాడు. అతని గురించి ఎవ్వరికీ తెలియదు. అయితే అతనికంటే ఎన్నోరెట్లు అధికంగా జీతాన్ని పొందుతోన్న సుందర్ పిచ్చయ్ గురించి ఈ ప్రపంచానికే తెలుసు.

మార్కులను దాటి జ్ఞానసంపదను పెంచుకున్నప్పుడు మాత్రమే ఇది సాధ్యమవుతుంటుంది. అదే మిమ్మల్ని ఉన్నతస్థానానికి తీసుకెళుతుండే నిచ్చెన. ఆ జ్ఞానసంపదను అందించే దేనినైనా పాఠంగా స్వీకరించండి. అటువంటి పాఠాలను అందించే ఎవరినైనాసరే, గురువుగా స్వీకరించండి. తరగతిగదిని దాటి మీకు తగిన అధ్యాపకులను వెదకండి. ●

'అధ్యాపకులు అందించే ప్రోత్సాహమే ఒక చిన్నారి యొక్క జీవితాన్ని మార్చే స్తుంటుంది. జీవిత సహచరి అందించే ప్రోత్సాహమే వివాహబంధాన్ని బలపరుస్తుంటుంది. ఒక నాయకుడు అందించే ప్రోత్సాహంతో, ఎవరినైనాసరే, తమ ప్రతిభాపాటవాలను అవగతం చేసుకునే అవకాశాన్ని అందిస్తుంటుంది' అంటూ జాన్ మేక్స్‌వేల్ అనే మేధావి చెప్పాడు. 'చదువులో 90 శాతం అందించవలసినది ప్రోత్సాహమే, మిగతా 10 శాతానికి పాఠాలను బోధిస్తే చాలు'అని అనటోల్ ఫ్రాన్ వాక్కు.

ఒక విద్యార్థి యొక్క జీవితాన్ని ప్రోత్సహిస్తూ మార్చివేసిన ఒక ఉపాధ్యాయిని గురించిన ప్రసిద్ధి చెందిన కథ ఇది...

వారాంతం ముగిసి, సోమవారం ఉదయం తరగతి గదికి చేరుకుంది ఉపాధ్యాయిని సుమతి. తరగతి గదిలోకి ప్రవేశించగానే విద్యార్థులనందరినీ చూసి "Love you all" అని చెప్పింది. ఇది ఆమెకు అలవాటు. తను అబద్ధం చెబుతున్నాననే విషయం తనకే తెలుసు. ఎందుకంటే, తరగతి గదిలో ఒక విద్యార్థిని మాత్రం ఆమె ఆప్యాయతతో చూడలేకపోయింది. ఏమాత్రం సరిగ్గా చదవని, శుభ్రమైన దుస్తులను ధరించని, ఎటువంటి క్రమశిక్షణ పాటించని, ఎటువంటి మంచి లక్షణాలు లేని ఆ విద్యార్థి పేరు మహేష్. మహేష్‌ను ఆమె ద్వేషిస్తుంటుంది.

అందరిపై ఆప్యాయతానురాగాలను కురిపిస్తుండే సుమతి, అతనిపట్ల ప్రవర్తించే తీరు విభిన్నమైనది. ఎటువంటి తప్పుడు విషయానికైనా అతడినే ఉదాహరణగా చూపిస్తుంటుంది. ఏ ఒక్క మంచి విషయానికీ అతని పేరును ప్రస్తావించదు.

త్రైమాసిక పరీక్షలు వచ్చాయి. విద్యార్థిని విద్యార్థుల ప్రోగ్రెస్ రిపోర్టులు తరగతి ఉపాధ్యాయుల నుంచి ప్రధానోపాధ్యాయుని సంతకం కోసం పంపించబడ్డాయి. రిపోర్ట్స్‌ను చూసిన ప్రధానోపాధ్యాయుడు, సుమతి టీచర్‌ను పిలిపించాడు. మహేష్ ప్రోగ్రెస్ రిపోర్ట్ ఆయన చేతిలో ఉంది.

''దీనిని ప్రోగ్రెస్ రిపోర్ట్ అని అంటున్నాము. ఇది ఒక విద్యార్థి యొక్క ప్రోగ్రెస్‌ను ప్రకటించాలి. ఈవిధంగా 'ఇతను ఉత్తీర్ణుడు కాలేడు'అంటూ నిరాశావహంగా వ్రాయకూడదు''అని చెప్పాడు ప్రధానోపాధ్యాయుడు. అందుకు సుమతి సందిగ్ధతతో ''అతని గురించి వ్రాసేందుకు ఒక మంచి విషయం కూడ లేదు సార్'' అని బదులిచ్చింది.

అప్పుడు ప్రధానోపాధ్యాయుడు కొన్ని పేపర్లను సుమతి టీచర్ చేతిలో పెట్టాడు. అవి గత సంవత్సరాలలోని మహేష్ యొక్క ప్రోగ్రెస్ రిపోర్టులు. వాటిని సుమతి టీచర్ చూసింది. మూడవ తరగతి రిపోర్ట్‌లో 'ఈ తరగతిలో మహేష్ చాలా ప్రతిభావంతుడు' అని వ్రాసి ఉన్నది. ఆ వాక్యాన్ని చదివిన సుమతి నమ్మలేక ఆశ్చర్యములో మునిగిపోయింది. నాలుగవ తరగతి రిపోర్ట్‌లో 'మహేష్ అమ్మగారు రాచపుండు వ్యాధి పీడితులయ్యారు. అందువలన ఆమె గతంలోలాగ తన కుమారుని పట్ల శ్రద్ధ చూపించలేకపోతున్నారు. దాని ఫలితం అతనిలో కనిపిస్తోంది'అంటూ వ్రాయబడింది. ఐదవ తరగతి ప్రోగ్రెస్ రిపోర్ట్‌లో 'మహేష్ అమ్మగారు చనిపోయారు. తనకు మన యొక్క మార్గనిర్దేశం అత్యంతావశ్యకం. లేకపోతే మనం ఆ బాలుడిని కోల్పోతాము'అని వ్రాయబడి ఉంది.

కన్నీటిపర్యంతమైపోయిన సుమతి టీచర్ ప్రధానోపాధ్యాయుని వైపు చూస్తూ, ''ఇకమీదట నేను చేయాల్సినది నాకు అర్థమయ్యింది సార్''అని చెప్పింది.

మరుసటిరోజు ఉదయం తరగతి గదికి చేరుకున్న ఆమె ఎప్పటిలాగానే "Love you all" అని చెప్పింది. ఈసారి కూడ ఆమె అబద్ధం చెబుతోన్న విషయం ఆమెకు తెలుసు. ఎందుకంటే ప్రస్తుతం మిగతా పిల్లలకంటే మహేష్‌పట్ల ఆమెకు అమితమైన ఆప్యాయతానురాగాలు. అంతేకాదు, అందరితో ఆమె ప్రవర్తించే తీరే మారిపోయింది.

ఆ తదనంతరం ఒక్కొక్క మంచి విషయానికి సంబంధించి అతని పేరు చెప్పబడింది. రోజూ అతడిని ప్రోత్సహించేవిధంగానే మాట్లాడసాగింది. అత్యంత అక్కరతో ఒక్కొక్క పాఠాన్ని చక్కగా వివరించి చెప్పడంతో, దాని యొక్క ఫలితాలు అతని చదువులో, ప్రవర్తనలో , వస్త్రధారణలో, క్రమశిక్షణలో స్పష్టంగా కనిపించాయి.

ఆ సంవత్సరం పాఠశాల చివరిరోజు వచ్చింది. అందరూ విద్యార్థిని విద్యార్థులు తమ ఉపాధ్యాయిని ఉపాధ్యాయుల కోసం బహుమతులను తీసుకొచ్చి తరగతి గదిలో పెట్టారు. వాటి మధ్యలో ఒక పెట్టె మాత్రం, పాత దినపత్రికలతో చుట్టివేయబడివున్నది. సుమతి టీచర్‌కు దానిని చూడగానే, అది మహేష్ తీసుకొచ్చినదని అనిపించింది. వెనువెంటనే దానిని తెరిచి చూసింది. అందులో సగం ఉపయోగించిన సెంట్‌బాటిల్ ఒకటి, కొన్ని రాళ్ళు, కొన్ని చేతిగాజులు కనిపించాయి. వాటిని చూడగానే మిగతా విద్యార్థిని విద్యార్థులు బిగ్గరగా నవ్వారు.

సుమతి టీచర్ ఆ సెంట్‌బాటిల్లోని సెంట్‌ను తన శరీరానికి పూసుకుంది. గాజులను తీసుకుని తన చేతులకు అలంకరించుకుంది. చాలా అరుదుగా నవ్వుతుండే మహేష్ చిరునవ్వులతో, ''ఇప్పుడు మీ దగ్గర మా అమ్మ వాసన వస్తోంది. ఆమె చివరగా ఉపయోగించిన సెంట్‌బాటిల్ ఇదే. ఈ గాజులు చివరగా ఆమె చేతులనుంచి తీసివేయబడ్డాయి''అని చెప్పాడు.

రెండు సంవత్సరాలు గడిచిపోయాయి. ఆ తరువాత సంవత్సరం పాఠశాల చివరిరోజున సుమతి టీచర్ మేజాబల్లపై ఒక ఉత్తరం ఉన్నది. 'ఇంకా కొంతమంది టీచర్స్‌ను నేను చూశాను. కానీ, నేను చూసిన అత్యుత్తమ ఉపాధ్యాయిని మీరే - మీ అభిమాని మహేష్' అంటూ ఆ ఉత్తరంలో వ్రాయబడివున్నది. ఈవిధంగా ఒక్కొక్క సంవత్సరం చివరిరోజున అవే వాక్యాలతో ఒక ఉత్తరం లభిస్తోంది.

# తల్లిరూపంలో ఉపాధ్యాయులు!

సంవత్సరాలు దొర్లిపోయాయి. సుమతి టీచర్ వేరే పాఠశాలకు వెళ్ళిపోయారు. వేరే ఊరుకు వెళ్ళడం జరిగింది. మహేష్‌తో మాటలు లేవు. ఆమె పదవీ విరమణ పొందింది. ఒకరోజు అకస్మాత్తుగా ఆమెను కలుసుకునేందుకు వచ్చాడు మహేష్. దూరంగానున్న ఒక నగరంలో ప్రముఖ వైద్యునిగా పని చేస్తున్నట్లుగా చెప్పాడు. ''నేను జీవితంలో ఎంతోమందిని చూశాను. కానీ, మీలాగ ఒకరిని ఇప్పటివరకు చూడలేదు. నాకు పెళ్ళి జరుగబోతోంది. మీరు లేకుండా నా పెళ్ళి పరిపూర్ణతను పొందలేదు. దయచేసి నా పెళ్ళికి మీరు తప్పకుండా రావాలి''అంటూ పెళ్ళిపత్రికను అందించాడు. దానితోపాటు విమాన టిక్కెట్లను కూడ అందించాడు.

ప్రస్తుతం ఆమె దగ్గర సెంట్‌బాటిల్ లేదు. గాజులు భద్రంగా ఉన్నాయి. వాటిని చేతులను అలంకరించుకుని పెళ్ళికి బయలుదేరింది. కల్యాణ మండపములో మహేష్ తప్ప, వేరెవ్వరూ ఆమెకు తెలియదు. వెనుక వరుసలో ప్రశాంతంగా కూర్చుంది. వేదికపై నిలబడి ద్వారంవైపే చూస్తోన్న మహేష్, ఆమెను చూడగానే పరుగులు పెట్టుకుంటూ ఆమె దగ్గరకు వచ్చాడు. ఆమె చేతులను పట్టుకుని ముందు వరుసకు తీసుకెళ్ళి కూర్చోబెట్టాడు. 'అమ్మ'అనే స్టిక్కర్ అంటించి, రిజర్వ్ చేయబడిన కుర్చీలో ఆమెను కూర్చోబెట్టాడు.



''ఈమె మాత్రం లేకపోయినట్లయితే, నేను ఈచోట నిలబడేందుకు కుదిరేది కాదు''అంటూ తన భార్యకు పరిచయం చేశాడు. ఆమె గురించి చెబుతూ మహేష్ కన్నీటిపర్యంతమైపోయాడు.

సుమతి టీచర్ ఆ పెళ్ళికూతురువైపు చూస్తూ, ''మహేష్ లేకపోయినట్లయితే, ఒక టీచర్ విద్యార్థిని విద్యార్థులతో ప్రేమాభిమానాలతో కలసిపోతుండాలనే విషయాన్ని గ్రహించేదానిని కాదు''అని చెప్పింది.

ఉపాధ్యాయిని ఉపాధ్యాయులే ఒక్కొక్కరికి పెంపుడు తల్లులుగా మారిపోతుంటారు.

# అభ్యాసమే చదువు!

ఒక యువకునికి గాయకునిగా పేరు పొందాలనే ఆశ. ఒక సంగీత విద్వాంసుని దగ్గర శిక్షణకు చేరాడు. ఒకే ఒక పాటను ఒక వారం పాటు చెప్పిన విద్వాంసుడు, రోజూ ఆ పాటనే పాడమని చెప్పాడు. ఒక్కొక్కరోజు తప్పులను సరిదిద్దుతుంటాడు. మూడునెలలపాటు ప్రతిరోజూ ఒక గంటపాటు ఒకే పాటను పాడుతూ విరక్తి చెందిన అతను, ఒకానొక దశలో గాయకుడు కావాలనే ఆశను వదిలేసి ఒక హోటల్లో పనిలో చేరిపోయాడు.

ఒకరోజు ఆ హోటల్‌కు ఎవరో వచ్చి, పాటల పోటీని నిర్వహించాడు. ఇతను కూడ ఆ పోటీలో పాల్గొని, తను అభ్యసించిన ఒకే పాటను పాడటం జరిగింది. ప్రేక్షకులు సంతోషంతో కరతాళధ్వనులను చేయగా, ఆ పోటీని నిర్వహించిన వ్యక్తి వచ్చి ఇతడిని ఆప్యాయంగా కౌగిలించుకున్నాడు. ''అద్భుతంగా పాడావు. నీ గురువు ఎవరు? ఇంకొక పాటను పాడతావా?''అని అడిగాడు. తనకు ఈ ఒక్క పాటను పాడటం మాత్రమే తెలుసు. నేనొక ప్రారంభదశ విద్యార్థిని అని అతను చెప్పిన విషయాన్ని సదరు వ్యక్తి నమ్మలేకపోయాడు.

''అప్పుడు మీ గురువుగారు గొప్ప మేధావి''అని పొగిడిన సదరు వ్యక్తి, అతడిని బహుమతితో సత్కరించాడు. మరుసటిరోజే తన గురువు దగ్గరకు ఉరుకులు, పరుగులతో చేరుకున్న అతను, తనను మన్నించమని అభ్యర్థించి మరలా సంగీత శిక్షణను పొంది, కొన్ని రోజుల తదనంతరం గొప్ప గాయకునిగా మారిపోయాడు.

అధ్యాపకులు ఏది చేసినప్పటికీ, దాని వెనుక ఒక అర్థం ఉంటుంది.

# ఉత్తమ ఉపాధ్యాయులు ఈవిధంగానే ఉంటారు!



- తను నేర్పించే పాఠాలకు సంబంధించిన విషయాలను చదువుతూనేవుంటారు. వాటిని విద్యార్థిని విద్యార్థులకు నేర్పించేందుకు తగిన మార్గాలను వెదుకుతూనేవుంటారు.
- సహనం, శాంతం ఆయన యొక్క గుర్తింపు లక్షణాలుగా ఉంటుంటాయి. ఎట్టి పరిస్థితులలోనైనా సహనాన్ని కోల్పోయి కోపావేశాలను వ్యక్తీకరించరు.
- తనపట్ల తను గట్టినమ్మకాన్ని కలిగివున్నట్లుగానే, తన విద్యార్థిని విద్యార్థులపట్ల అపారమైన నమ్మకాన్ని కలిగివుంటారు. ఆ నమ్మకం తనను విద్యార్థిని విద్యార్థులకు ఆత్మీయునిగా మార్చేస్తుంటుంది.
- విద్యార్థిని విద్యార్థులకు అభిమానపాత్రులుగా ఉంటుంటారు. తాము ఇష్టపడుతుండే అధ్యాపకులు బోధించే పాఠాలనే విద్యార్థిని విద్యార్థులు చక్కగా వింటుంటారనే విషయం వారికి తెలుసు.
- ప్రశ్నలను సంధించడంలో నిష్ణాతులుగా ఉంటుంటారు. మంచి ప్రశ్నలను అడుగుతుండే ఉపాధ్యాయులే, తమ యొక్క విద్యార్థిని విద్యార్థులను ప్రతిభావంతులుగా తీర్చిదిద్దుతుంటారు.

# ప్రపంచాన్ని పరిచయం చేసినవారు!

- ఒక ఉత్తమ ఉపాధ్యాయుడే మనకు ఈ ప్రపంచాన్ని పరిచయం చేస్తుంటాడు. మనలను ఒక మంచిమనిషిగా తీర్చిదిద్ది ఈ ప్రపంచానికి పరిచయం చేస్తుంటారు.
- మనం చూస్తుండే విషయాలన్నింటిలో ఏది తప్పు? ఏది ఒప్పు? అనే విషయాలను విభజించి చూసి, గ్రహించ గలిగే జ్ఞానాన్ని మనకు అందిస్తుంటారు.
- ఆయన పాఠాన్ని బోధించే విధానాన్ని చూసి, మనలో ఆసక్తి చెలరేగి, తరగతి గదిలో కూర్చుండి పోతుంటాము.
- చాలా కష్టమైన పాఠాలను కూడ జీవితంలోని కొన్ని సంఘటనలను ఉదాహరణలుగా చెబుతూ, మనకు తేలిగ్గా అర్థమయ్యేవిధంగా చెబుతుంటారు.
- మనం ఉపాధ్యాయుని దగ్గర భయంతో కొంతదూరాన్ని పాటించుతుంటాము. స్నేహితులతో సహజంగా కలసి పోతుంటాము. ఉత్తమ ఉపాధ్యాయులు కూడ స్నేహితులులాగ మనతో కలగలసిపోతుంటారు.
- మార్కులకోసం చదువులో మాత్రమే మనం పురోగమించాలని భావించినట్లుగానే, జీవితంలో మన అభివృద్ధికి తగిన అక్కరను కనబరుస్తుంటారు.



## మార్పును కలిగించండి!




''పాఠశాల గంట మ్రోగగానే తరగతివైపుకు నడుస్తుండే ఒక ఉపాధ్యాయుడు, పాఠాన్ని బాగా జీర్ణం చేసుకున్న వ్యక్తిగా ఉండవచ్చు. అయితే, ఆయనకు పిల్లల మనస్తత్వం ఏ స్థాయికి తెలుసుననే విషయం అంతకంటే ముఖ్యాతిముఖ్యం'' అని చెప్పారు ప్రముఖ విద్యావేత్త ప్రొఫెసర్ యష్‌పాల్.

ఉపాధ్యాయులు గుర్తుంచుకోవలసిన ఇంకొక విషయం, ఇంకా 50 సంవత్స రాల తదనంతరం మనం ఏ కారులో పయనించబోతున్నామనేది ప్రధానం కాదు. బ్యాంకు ఖాతాలో ఎంత డబ్బు ఉన్నదనేది ప్రధానమైన విషయం కాదు. ఎటు వంటి ఇంట్లో నివసిస్తున్నామనేది ముఖ్యం కాదు. అయితే, ఎంతమంది పిల్లల జీవితాలలో మనం మంచి మార్పును కలిగించామనే విషయం అన్ని విషయాల కంటే ముఖ్యమైనది.

ప్రియమైన ఉపాధ్యాయుడు ఒకరు, తమ విద్యార్థిని విద్యార్థులు చెప్పే విషయాలను చెవియొగ్గి వింటుంటారు. తద్వారా తనకు, పిల్లలకు మధ్యనున్న దూరాన్ని తగ్గించివేయడం జరుగుతోంది. తన విద్యార్థిని విద్యార్థుల స్థాయికి చేరుకుని వారి మెదళ్ళలో చదువును నాటుతున్నాడు. పిల్లలు తమ యొక్క నిజమైన ప్రతిభాపాటవాలను గ్రహించి, సరైన పురోగమన మార్గాన్ని ఎంపిక చేసుకునేందుకు తగిన మార్గనిర్దేశనం చేస్తుంటాడు. వారి మనస్సులో ఆశావహ దృక్పథాన్ని సానుకూల ఆలోచనలను బలపరుస్తుంటాడు. పిల్లలకు దారి చూపించే వెలుగులాగ ఉంటుంటాడు.

## అంకితభావంతో అధ్యాపకుడు!




కొత్తగా వచ్చిన లెక్కల మాస్టారును తలుచుకుంటే ఒక పాఠశాలలోని విద్యార్థిని విద్యార్థులు నిద్రను కోల్పోతుంటారు. అందరూ 90 మార్కులు తగ్గకుండా మార్కు లను పొందాలనేది ఆయన ఎదురుచూపు. ఎక్కువ హోంవర్క్‌ను అందిస్తుంటాడు. తరచుగా పరీక్షలను పెడుతుంటాడు. సాయంత్రం పాఠశాల ముగిసిన తరువాత కూడ ప్రత్యేక తరగతులను నిర్వహిస్తుంటాడు.

ఈ సమస్యను తట్టుకోలేకపోయిన విద్యార్థిని విద్యార్థులలో కొందరు కలగలసి పోయి, ఆయన గురించి ఓ తప్పుడు సమాచారంతో కూడిన ఉత్తరాన్ని, తమ పేర్లు లేకుండా వ్రాసి, విద్యాశాఖ అధికారులకు పోస్ట్ చేశారు. తత్ఫలితంగా ఆయన గురించిన విచారణ జరగడంతో ఆయన కృంగిపోయాడు. 'నా కుటుంబాన్ని కూడ ఏమంతగా పట్టించుకోకుండా, పాఠశాలే గతి అంటూ విధులను నిర్వహించాను. నాకెందుకు ఇటువంటి పరీక్షలు?' అంటూ ఆయన గొణక్కుంటూనే ఉండసాగాడు. ఆ ఉత్తరాన్ని వ్రాసిన విద్యార్థుల మనస్సులలో అపరాధ భావన మొదలయ్యింది. అయినప్పటికీ ఆ ఉపాధ్యాయుడు అంకితభావంతో తన విధులను ఎప్పటిలాగానే నిర్వహించసాగాడు. పబ్లిక్ పరీక్షలలో ఆ పాఠశాల విద్యార్థిని విద్యార్థులు, ఆ చుట్టు ప్రక్కల ఊరులలోనున్న పాఠశాలలకంటే అధిక మార్కులను సాధించారు. అప్పుడే సదరు విద్యార్థులకు తమ అధ్యాపకుని ఔన్నత్యం అవగతమయ్యింది. వెంటనే ఆయన పాదాలపై ప్రణమిల్లి మన్నించమంటూ వేడుకున్నారు.

తరగతిగదిలో మొదటి వరుసలో కూర్చున్న విద్యార్థులను గురించి ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పెద్దగా శ్రమపడటం లేదు. వెనుక బెంచీలలో కూర్చునే విద్యార్థులే వారి యొక్క శ్రమను ఎదురుచూస్తుంటారు. మధ్య బెంచీలలో కూర్చున్నవారికోసమూ అధ్యాపకులు ఒకవిధముగా శ్రమించాల్సి ఉంటుంది. అందరూ ఒకేవిధంగా నేర్చుకోవడము లేదు. ఒకేవిధముగా మార్కులను పొందడం లేదు.

ఒక విద్యార్థికి ఏవిధంగా బోధించడం ఇష్టమౌతుందో, ఆవిధంగా బోధించడం ద్వారా ఆ విద్యార్థి సులభంగా, త్వరితంగా పాఠాలను నేర్చుకునేందుకు కుదురుతుంది. మెదడు కార్యనిర్వహణను పరిశోధించి, ఈవిధంగానే చెబుతున్నారు శాస్త్రవేత్తలు. కానీ, విద్యకు సంబంధించిన పరిశోధనలు, వైజ్ఞానిక పరిశోధనలు దీనికి విభిన్నమైన నిజాలను రూఢీ పరుస్తున్నాయి.

ఒక్కొక్క వ్యక్తి, మిగతా వ్యక్తుల నుంచి విభిన్నంగా ఉంటుంటాడు.

# ఏవిధంగా పాఠాన్ని బోధించాలి?



'అందరూ ప్రత్యేకమైన సృష్టి'అంటూ వైజ్ఞానికరంగం చెబుతోంది. ఈవిధంగానే విద్యార్థినివిద్యార్థులు ఉంటుంటారు. చదువుకు సంబంధించిన ఆలోచనలు, భావోద్వేగాలు ఒక్కొక్క విద్యార్థిని విద్యార్థికి విభిన్నంగా ఉంటుంటాయి. ఒక్కొక్కరి యొక్క బలం వేర్వేరు విధంగా ఉంటుంది. ఒక విద్యార్థి యొక్క మెదడులో ముఖ్యమైన భాగాలు ఏవిధంగా ఉంటున్నాయో, దాని ప్రకారం, అతని యొక్క నేర్చుకునే ప్రతిభ ఉంటుంటుంది. ఆ ప్రతిభను అనుసరించే అతని యొక్క చదువు కొనసాగుతుంటుంది.

- బొమ్మలు, ఛాయాచిత్రాలు మరియు వీడియోలను చూస్తూ నేర్చుకోవడం 'దృశ్యరూప శిక్షణ'అని చెప్పబడుతోంది. చిత్రాలనే పాఠాలుగా భావించే పలువురికి ఇది సులభంగా అర్థమవుతుంటుంది.
- భావోద్వేగపరంగా నేర్చుకోవడం ఇంకొక పద్ధతి. సైగలు, తాకడం, చేతులతో చేస్తుండే కదలికలు అంటూ శారీరకంగా నేర్చుకోవడం ఇంకొక పద్ధతి.
- కొంతమందికి శబ్దరూపంగా నేర్చుకోవడం నచ్చుతుంటుంది. రికార్డ్ చేయబడిన పాఠాలను వింటూ వీరు నేర్చుకుంటుంటారు.
- కొంతమంది మాటల ద్వారా నేర్చుకోవడం సులభంగా ఉంటుంటుంది. వ్రాస్తూ, వింటూ వీరు నేర్చుకుంటుంటారు.
- కొంతమందికి కంఠస్థం చేయడమనేది నచ్చదు. ఒక పాఠాన్ని బోధిస్తున్నప్పుడు, దానికి సంబంధించిన కారణాలను వివరించి చెప్పినప్పుడే వారు అర్థం చేసుకుంటుంటారు.
- కొంతమందికి గ్రూప్ స్టడీ నచ్చుతుంటుంది. ఒకే తరగతిలో చదువుతోన్న విద్యార్థులు కలసిపోయి, పాఠాన్ని గురించి చర్చించుకుంటూ చదువుతుంటారు. ఈవిధమైన చర్చ వారి యొక్క చదువుకు ఉపయోగపడుతుంటుంది.
- కొంతమంది ఒంటరిగా కూర్చుని చదువుకోవడం నచ్చుతుంటుంది. ప్రశాంతమైన వాతావరణంలో ఒంటరిగా కూర్చుని ఎటువంటి శబ్దాలు చేయకుండా చదువుతుంటారు. ఈవిధంగా చదువుకుంటే ఆ యా పాఠాలు బాగా గుర్తుంటాయనేది వారి యొక్క నమ్మకం.

'ఒక్కొక్కరికి నచ్చినవిధంగా, తగినవిధంగా ఉంటుండే శిక్షణ ఏమిటనే విషయాన్ని అవగతం చేసుకుని, అందుకు తగినవిధంగా బోధించినట్లయితే, ఆ శిక్షణ ఉత్తమంగా ఉంటుంది' అనేది విద్యావేత్తల అభిప్రాయం. అయితే దీనిని ఎదురుచూసేవారూ ఉన్నారు. 'ఇది వైజ్ఞానికపరంగా నిరూపించిన నిజం కాదు. ఈ అభిప్రాయాన్ని విద్యావేత్తలు తప్పుగా అర్థం చేసుకుంటున్నారు. ఒకరికి ఏవిధంగా బోధిస్తే, అతని మెదడు ఉత్సాహవంతమై చదువుకోవడాన్ని ప్రోత్సహిస్తుందనే విషయాన్ని తెలుసుకునేందుకే ఈ బోధనపద్ధతి సాయపడుతుంటుంది. అయితే, ఇదే ఒకరిని ఉత్తమ విద్యార్థిగా మార్చేయదు అని చెబుతున్నారు మేధావులు.

## అసలు నిజం ఏమిటి?

- ఒక్కొక్కరూ విభిన్నమైనవారు. అందువల్లనే వారి యొక్క నేర్చుకునే ప్రతిభ కూడ విభిన్నంగాఉంటుంటుంది. కొంతమందికి ప్రత్యేక ప్రతిభలు ఉంటుంటాయి. కొంతమందికి ప్రత్యేక అవసరాలు ఉంటుంటాయి. చదువుతూ జ్ఞానాన్ని పొందడమనేది వివిధ రూపాలను కలిగివుంటుంది. ఏ ఒక్కరూ ప్రతిభాపాటవాలు లేనివారు కాదు. అధ్యాపకులు వారి యొక్క ప్రతిభను అవగతం చేసుకోలేకపోతున్నారనేదే నిజం.
- విద్యార్థిని విద్యార్థుల ఆసక్తులు విభిన్నమైనవి. కొంతమంది కొన్ని పాఠాలు చేదుగా అనిపిస్తుంటాయి. కొన్ని పాఠాలు తీపిగా ఉంటాయి. ఏ పాఠం అయితే నచ్చుతుందో, దానినే వేగంగా, వివరంగా అధ్యయనం చేస్తుంటారు.
- విద్యార్థిని విద్యార్థులు విద్యను నేర్చుకోవడంలో, వారి యొక్క నేపథ్యం కూడ ఆధిక్యతను ప్రదర్శిస్తుంటుంది. మూడు తరాలుగా విద్యను అభ్యసిస్తోన్న కుటుంబం నుంచి వచ్చిన విద్యార్థి, మొదటి తరానికి చెందిన విద్యార్థి ఒకే విధంగా అభ్యసించేందుకు కుదరదు. ఇంట్లో చదువుకునేందుకు అవకాశం లేని పేద విద్యార్థి, సకలసౌకర్యాలు కలిగిన ధనవంతుడైన విద్యార్థి ఒకేవిధంగా చదవడం లేదు.
- పలువురికి నేర్చుకోవడంలో ఏదో ఒక లోపం ఉంటుంటుంది. దీనిని రోగం అని అనుకోవలసిన అవసరం లేదు. క్లిష్టమైన లెక్కలను కూడ సులభంగా చేస్తుండే ఒక విద్యార్థి, నాలుగు వరుసల వేమన / సుమతి శతక పద్యాలను కంఠస్థం చేయడానికి కష్టపడుతుంటాడు. ఈ విషయాన్ని అవగతం చేసుకుని అతనికి తగిన విధంగా బోధన చేయాలి.

## ఈ విషయమై అధ్యాపకులు ఏమి చేయాలి?

- తరగతి గదిలోని ఒక్కొక్క విద్యార్థి కోసం తన బోధన పద్ధతిని ఉపాధ్యాయుడు మార్చుకునేందుకు కుదరదు. కాబట్టి తనకు తెలిసిన ఉత్తమ పద్ధతి ప్రకారం బోధన చేయవచ్చు.
- విద్యార్థిని విద్యార్థులు నేర్చుకునే విధానాన్ని చూడకుండా, వారి యొక్క ఆసక్తిని, కుటుంబ నేపథ్యాన్ని ఉపాధ్యాయులు గమనించాలి.
- విద్యార్థిని విద్యార్థులు నేర్చుకునే ప్రతిభాపాటవాలకంటే, ఒక పాఠం యొక్క సారాంశమే వారిని వేగాతివేగంగా, అత్యుత్తమంగా నేర్చుకోవడాన్ని తీర్మానిస్తుంటుంది. అందుకు తగినవిధంగా సాయపడుతుంటుంది.
- కేవలం సంభాషణగా మాత్రమే ఉండకుండా, దృశ్యరూప బోధన, భావోద్వేగ పరమైన బోధన అంటూ పలువిధాలైన బోధన పద్ధతులతో శిక్షణను అందించాలి. ఆవిధమైన శిక్షణలు విద్యార్థులకు అత్యంత ఉపయుక్తం.
- అన్ని పాఠాలను ఒకేవిధంగా బోధించేందుకు కుదరదు. వేర్వేరు పాఠాలను ఒకేవిధమైన పద్ధతిలో విద్యార్థినివిద్యార్థులు నేర్చుకునేందుకు కుదరదు. భాష సంబంధమైన పాఠాలను నేర్చుకోవడం వేరువిధం. సామాన్యశాస్త్ర పాఠాలను నేర్చుకోవడం వేరువిధం. తరగతి గదిలో ఏ పాఠాన్ని ఏవిధంగా నేర్పించడం ఉత్తమమనే విషయాన్ని గ్రహించి, అందుకు తగినవిధంగా అధ్యాపకులు కార్యనిర్వహణ చేయాలి.
- ఒక విద్యార్థి నేర్చుకునే పద్ధతికి, అతను అత్యుత్తమంగా నేర్చుకునేందుకు ఎటువంటి సంబంధం లేదు. అది ప్రతిభకు సంబంధించినది. ●


RAMRAJ కాటన్ భారతీయ సంస్కృతి

# తేటతెలుపు

భావనలు

**THEATA TELUPU**

తెలుగు మాసపత్రిక

సంపుటి - 8 సంచిక - 6

సెప్టెంబర్, 2025

విలువైన ప్రచురణ - లోకజ్ఞానసూచిక

గౌరవ సంపాదకులు

**కె.ఆర్. నాగరాజన్**

సంపాదకుడు

**టి.జె. జ్ఞానవేల్**

కార్యనిర్వాహక సంపాదకుడు

**ఐ. అరుణ్**

పుస్తక అలంకరణ - సమాచార సేకరణ

తరు మీడియా (ప్రై) లిమిటెడ్.,

A2, క్రింది అంతస్తు, నెం:110,

ట్రినిటీ కాంప్లెక్స్, నాలుగవ అవెన్యూ,

అశోక్ నగర్, చెన్నై - 600 083.

చరవాణి : 99529 20801

email : contacttharu@gmail.com



ఈ పుస్తకంలోని ఏ ఒక్క భాగమూ ముద్రాపకుని వ్రాత పూర్వకమైన ముందస్తు అనుమతి పొందకుండా మలి ముద్రణ చేయడమో, అచ్చు మరియు అంతర్జాల ముద్రణా విధానాలలో మలి ముద్రణ చేయడమో, కాపీరైట్ చట్టరీత్యా నిషేధించబడినది.



Published by

**K.R. NAGARAJAN**

Published from

10, Sengunthapuram, Mangalam Road

TIRUPUR-641604, TAMILNADU

Phone No : 0421- 4304106

Cell No : 98422 74137

# నేర్చుకునే ఆసక్తిని తగ్గిస్తుండే 6 విషయాలు!



పిల్లలు నేర్చుకునే ఆసక్తిని తగ్గించి వేస్తుండే విషయాలు ఏమిటి? అధ్యాపకులు దీనికి ఒకవిధంగా జవాబును చెబుతుంటారు. విద్యార్థిని విద్యార్థులు ఇంకొకవిధంగా జవాబులను చెప్పొచ్చు. పాఠశాల విద్యార్థిని విద్యార్థులతో చేయబడిన ఒక సర్వేక్షణ ద్వారా ఆరు విషయాలను విద్యావేత్తలు పేర్కొంటున్నారు. ఈ విషయాలను అధ్యాపకులు, వాటి యొక్క పరిపూర్ణ అర్థంతో అవగతం చేసుకున్నట్లయితే, విద్యార్థిని విద్యార్థులను మరింత ఉన్నతస్థాయికి పురోగమించే విధంగా చేసేందుకు కుదురుతుంది.

**కఠినమైన పరీక్ష :**

పరీక్ష అనేది విద్యార్థిని విద్యార్థుల యొక్క ప్రతిభను వారికే అవగతం చేసి, వారి యొక్క ఆత్మవిశ్వాసాన్ని బలపరిచేందుకే నిర్వహించబడుతుంటుంది. అయితే పలువురు విద్యార్థిని విద్యార్థులు ఇష్టపడని ప్రథమ విషయంగా పరీక్షే భావించబడుతుంటుంది. చక్కగా చదువుతుండే విద్యార్థిని విద్యార్థులు, ఏమంతగా చదవని చివరి బెంచీ విద్యార్థులు అంటూ ఈ విషయంలో అందరూ ఒక్కటే. తరగతిగదిలో పాఠాన్ని చెబుతున్నప్పుడు, చక్కగా అర్థం చేసుకుంటుండే, ప్రశ్నలను అడిగితే వెంటనే జవాబులను చెబుతుండే, హోంవర్క్ చక్కగా వ్రాస్తూ ఉండే విద్యార్థిని విద్యార్థులలో కొంతమందిసైతం పరీక్షలలో మంచి మార్కులను పొందడం లేదు. పరీక్షలు వారిని ఆందోళనకు గురిచేస్తుంటాయి. కాబట్టి తరగతిలో చిన్న చిన్న పరీక్షలను కూడ మరీ కఠినంగా ఉండేవిధంగా చేయకూడదు. 'నేను అందించే ప్రశ్నాపత్రాన్ని చూసి అందరూ భయంతో పరుగులు పెట్టాలి'అనే మనోభావంతో పరీక్షలకు సంబంధించిన ప్రశ్నాపత్రాలను సిద్ధం చేయవద్దు. అదేసమయంలో మరీ సులభంగా ఉండాలనేమీ లేదు. పరీక్ష అనేది విద్యార్థిని విద్యార్థులను అందరినీ ఉత్సాహపరిచేవిధంగా, వారు చదివిన పాఠాలను వ్యక్తీకరించేవిధంగా ఉండాలి.

**లభించని రివిజన్ అవకాశం :**

ఒక అధ్యాపకుడు పాఠాన్ని బోధిస్తున్నాడు. తరగతి సమయం ముగియగానే వెళ్ళిపోతాడు. మరుసటిరోజు తరగతి గదికి చేరుకుంటున్న ఆయన, మరలా ఏదో ఒక కొత్త పాఠాన్ని చెబుతుంటాడు. లేకపోతే, నిన్న చెప్పిన పాఠాన్ని కొనసాగిస్తుంటాడు. విద్యార్థిని విద్యార్థులు 'సంక్షిప్తంగా నిన్నటి కథ'అనేవిధంగా నిన్నటి పాఠం మొట్టమొదటగా రివిజన్ చేయాలని ఆశిస్తుంటారు. పిల్లలు పలు విషయాలను చదువుతుంటారు. వాటిలో కొన్నింటిని మరలా మరలా చదవాలని ఆశిస్తుంటారు. అయితే, మన విద్యావిధానంలో అందుకు తగిన సమయాన్ని మనం కేటాయించడం లేదు. ఉదాహరణకు నీటి శీతలీకరణ యంత్రంలో పెడితే, అది మంచుగడ్డలాగ మారిపోతుంటుంది. ఈ విషయాన్ని పుస్తకంలో చదివే ఏ విద్యార్థి అయినాసరే,

దానిని మనసారా అవగతం చేసుకుని గుర్తుంచుకోవడం జరుగుతుంటుంది. అయితే, అందుకు తగిన అవకాశాన్నే కల్పించకుండా వరుసగా పాఠాలను బోధిస్తున్నప్పుడు, చదువును ఇష్టపడే వైనం తగ్గిపోతుంటుంది. అధ్యాపకునికి కల్పనాశక్తి, అభిరుచి ఉన్నట్లయితే, పాఠాలను చాలా ఆసక్తికరంగా పిల్లలకు నేర్పించడం జరుగుతుంటుంది.

### ఎక్కువసేపు మాట్లాడుతుండటం :

పలువురు ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాఠాలను బోధిస్తుండే తరగతి గదులను సంభాషణ వేదికలుగా భావించడం లేదు. విద్యార్థిని విద్యార్థులను ప్రేక్షకులుగా భావిస్తూ, మాట్లాడుతూనేవుంటారు. 'నేను మాట్లాడుతుండే విషయాలను మీరందరూ వింటూ ఉండటమే తరగతి నియమం. నా నోరు పని చేస్తుంటుంది. మీ చెవులకు మాత్రం పని కల్పించండి' అంటూ భావించకూడదు. రోజంతా ఈవిధంగా ఉపాధ్యాయుల మాటలను వింటుండటం చాలా కష్టం. ఆడుతూ పాడుతూ ఉత్సాహముగా ఉంటుండే వయస్సులోనున్న విద్యార్థిని విద్యార్థులకు ఈవిధంగా ఒకచోటే కూర్చునివుండటం మానసికంగా ఇబ్బందికరమైన విషయమే. ప్రాక్టికల్‌గా నేర్చుకునేందుకు ఏదైనా కార్యనిర్వహణ ద్వారా పాఠాలను చెప్పాలని విద్యార్థిని విద్యార్థులు ఆశిస్తుంటారు. అన్ని పాఠాలను ఆవిధంగా బోధించేందుకు కుదురకపోవచ్చు. అటువంటి సమయాలలో అధ్యాపకులు తమతో మాట్లాడుతూ పాఠాలను చెప్పాలని పిల్లలు ఎదురుచూస్తుంటారు.

### అర్థం కాకపోయినట్లయితే...

అధ్యాపకులు చెప్పే పాఠం అర్థంకాకపోయినట్లయితే, పిల్లలు నేర్చుకునే ఆసక్తిని కోల్పోతుంటారు. ఒక పాఠాన్ని అధ్యాపకుడు అర్థం చేసుకునే విధం వేరుగా ఉండవచ్చు. తను అర్థం చేసుకున్న విషయాన్ని అనుసరించి, విద్యార్థిని విద్యార్థులకు అధ్యాపకుడు బోధించలేకపోయినట్లయితే, అదొక వృథాప్రయాస. కొంతమంది ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు 'అర్థమయ్యిందా?' అని అడుగుతూ, విద్యార్థుల జవాబులను ఎదురుచూడకుండా, ఆ తరువాతి పాఠాన్ని బోధించడాన్ని మొదలుపెడుతుంటారు. 'అర్థం కాలేదు సార్' అని పిల్లలు చెప్పినట్లయితే, ''మిగతా వారందరికి అర్థమయ్యింది. నీకేమిటి సమస్య? నీ బుర్రను ఎక్కడ పెట్టావు?' అంటూ ప్రశ్నించే అధ్యాపకులూ ఉంటుంటారు. ఈ రెండూ తప్పు. ఒక్కొక్క పాఠాన్ని స్పష్టతతో చక్కగా వివరిస్తూ బోధించాలి. ఆవిధంగా చేయకుండా పాఠాలను బోధిస్తూవున్నట్లయితే పిల్లలు నానా అవస్థలు పడుతుంటారు.

### అలసటను కలిగించే పాఠం :


అలసట కలిగించేవిధంగా పాఠాన్ని బోధించడం, విద్యార్థిని విద్యార్థులకు చదువుపట్ల ఆసక్తిని తగ్గించివేస్తుంటుంది. పాఠ్య పుస్తకాలలో ఉంటుండే పలువిధాలైన పాఠాలు, పిల్లల యొక్క జీవితాలకు ప్రత్యక్ష సంబంధాన్ని కలిగివుండవు. 'ఈ పాఠాలను చదివినందువల్ల ఇప్పుడేమి ప్రయోజనం, భవిష్యత్తులో ఏమి ప్రయోజనం' అనే భావనలు పిల్లల మనస్సులలో తలెత్తుతుంటాయి. కాబట్టి వారికి ఈ పాఠాల వలన కలిగే ప్రయోజనాలను గురించి వివరించి చెప్పాలి. వారికి నచ్చిన విషయాలతోపాటు పాఠాన్ని కలగలిపి చెబుతున్నప్పుడు మాత్రమే పిల్లలు ఆసక్తిగా చదువుకుంటుంటారు. ఈ విషయంలో ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు చూపించే శ్రద్ధాభక్తులు, పాఠాన్ని బోధించే ముందు వారు సిద్ధమవుతుండే విధానాన్ని అనుసరించి విద్యార్థిని విద్యార్థులకు మంచి జరుగుతుంటుంది. అలసటను కలిగించే పాఠాన్ని కూడ అధ్యాపకులు ఆసక్తికరంగా చెప్పేందుకు కుదురుతుంది.

### మర్యాదగా ప్రవర్తించనప్పుడు :

పిల్లలు అమితాసక్తితో కొన్నికొన్నిసార్లు సందేహాలను వ్యక్తీకరిస్తుంటారు. అటువంటి సందర్భాలలో ''ఎలాంటి ప్రశ్నలను అడుగుతున్నారో చూడు. పో... నోరు మూసుకుని కూర్చో'' అంటూ తరగతి గదిలో మిగతా పిల్లలముందు అరిచినట్లయితే, ఆ ప్రశ్నను అడిగిన విద్యార్థి అవమానభారముతో కృంగిపోవడం జరుగుతుంటుంది. పాఠాలను బోధిస్తుండే అధ్యాపకులు పిల్లలపట్ల అమర్యాదగా ప్రవర్తించకూడదు. ఆత్మగౌరవం అనేది చిన్నారులకు, పెద్దలకు ఒకేవిధంగా ఉంటుంది కదా! విద్యార్థిని విద్యార్థుల యొక్క ఆత్మగౌరవాన్ని గాయపరిచినట్లయితే, అది వారి మనస్సులలో నేర్చుకోవాలనే ఆసక్తిని తగ్గించివేస్తుంటుంది. తమను తగిన మర్యాదలతో ఆదరిస్తుండే అధ్యాపకులను పిల్లలు అమితంగా ఇష్టపడుతుంటారు.

ఈ ఆరు విషయాలను తల్లిదండ్రులు, అధ్యాపకులు అర్థం చేసుకుని ప్రవర్తించినట్లయితే, పిల్లలు నేర్చుకోవాలనే ఆసక్తి మరింతగా పెంచుకుంటుంటారు. తద్వారా వారికి ఒక మంచి భవిష్యత్తును ఏర్పరిచేందుకు కుదురుతుంది. ●





# గురువు బోధించే అనుభవ సారం!

పాశ్చాత్య దేశాలలోని పలు విశ్వవిద్యాలయాలలో స్నాతకోత్సవం జరుపుతున్నప్పుడు కొంతమంది ప్రముఖులను ప్రసంగించ వలసినదిగా ఆహ్వానిస్తుంటారు. పాఠశాలలో, కళాశాలలో ఉత్తీర్ణత లను సాధించిన తదనంతరం, విద్యార్థిప్రాయాన్ని దాటి, ఇంకొక కొత్త జీవితంలోకి ప్రవేశిస్తుండే విద్యార్థిని విద్యార్థులకు, ఆ జీవితాన్ని గురించి, ఆ యా పద్ధతులను గురించి తగిన అవగాహనను కల్పించి, వారి యొక్క ఆత్మవిశ్వాసాన్ని బలపడేవిధంగా చేయడమే సదరు ఉప న్యాసాల యొక్క లక్ష్యం. అబ్దుల్ కలామ్, 'ఇన్ఫోసిస్' నారాయణ మూర్తి, స్టీవ్‌జాబ్స్, బిల్‌గేట్స్, జాక్ మా వంటి ప్రముఖుల ఉప న్యాసాలు అత్యంత ప్రసిద్ధం.

పాశ్చాత్యదేశాలకంటే గొప్ప పారంపర్య విద్యావ్యవస్థను కలిగి వున్నది మన భారతదేశం. ప్రపంచంలో అతి ప్రాచీనమైన నలందా విశ్వవిద్యాలయం, భారతదేశం ఏవిధంగా విద్యను అందించిందనే దానికి తగిన ఉదాహరణ. పలు దేశాలనుంచి విద్యార్థులు వచ్చి, బస చేసి, చదువుకునేందుకు తగిన మహత్తరమైన విద్యాలయంగా దీనిని రూపొందించారు మన పూర్వీకులు.

మనలను అబ్బురపరిచే ఒక విషయం ఉంది. 3,000 సంవత్స రాలకు ముందరి గ్రంథంగా 'తైత్తరీయ ఉపనిషత్తు' భావించబడు తోంది. తన గురుకులంలో శిక్షణ అభ్యసించిన శిష్యులకు ఒక గురువు యొక్క ప్రసంగం అందులో ఉన్నది. అదొక స్నాతకోత్సవ ఉప న్యాసం వంటిది. పాశ్చాత్యదేశాలలో నాగరికత అభివృద్ధి చెందకముందే మనం ఏ స్థాయికి పురోగమించామనే విషయాన్ని అవగతం చేస్తుండే ఆ ప్రసంగంలో సూచించబడిన కొన్ని బోధనలు :

- ఎప్పుడూ నిజాన్నే మాట్లాడు; నీ యొక్క బాధ్యతలను చక్కగా నిర్వహించు.
- చదవడం ముగిసిపోయిందని అనుకోవద్దు; వరుసగా గ్రంథ పఠనం చేయవలెను.
- గురువుతో జీవించినకాలం, నేటితో ముగింపుకువస్తోంది. ఇకమీదట కుటుంబసభ్యులతో కలగలసిపోయి, పెండ్లి చేసుకుని, సంతాన భాగ్యాన్ని పొంది సంతోషంగా జీవించాలి.
- నిజం యొక్క నీడ నుంచి ధర్మబద్ధమైన మార్గం నుంచి ఏమాత్రం దారితప్పవద్దు.
- వ్యాపారం, పరిశ్రమ, ఉద్యోగం అంటూ ఏది చేసినప్పటికీ, వాటి ద్వారా సమాజానికి మంచి జరగాలనే విషయాన్ని మరచిపోవద్దు.
- చదివిన చదువుతో సాధనలు చేయాలి. చదువుకున్న పాఠాలను మరువరాదు; అప్పుడప్పుడు జ్ఞాపకం చేసుకోవాలి.
- దేవుడిని, పూర్వీకులను నిరంతరం మనస్సులో తలచుకుంటూ ఉండాలి.
- తండ్రి, తల్లి, గురువు అనే ముగ్గురూ దైవస్వరూపులు. తల్లిని గౌరవించు; దేవతగా నమస్కరించు! తండ్రికి గౌరవించు; దేవుడిగా నమస్కరించు! నీ గురువును కూడ దైవంగా భావిస్తూ నమస్క రించు. నీ జీవితంలో మంచి మార్పులు తథ్యం.
- ఇంటికి వస్తుండే అతిథులను తగిన గౌరవమర్యాదలతో చూడాలి. ఆ దేవుడే నిన్ను పరీక్షించేందుకు వచ్చినట్లుగా భావించు.
- ఏది మంచి, ఏది చెడు అనే విషయాలను చక్కగా విభజించి చూడు. చెడును దూరంగా విసిరికొట్టు. ఎప్పుడూ మంచినే చేస్తూ వుండేందుకు ప్రయత్నించు.
- నీ గురువులో నువ్వు చూసిన లక్షణాలలో ఏవేవి మంచివో, వాటినే పాటించేందుకు ప్రయత్నించు; ఆయనలో నువ్వు చూసిన లోపా లను, బలహీనతలను మరచిపోవాలి.
- ఇప్పటివరకు నువ్వు చూసిన వ్యక్తులలో మీ యొక్క గురువే మీకు గొప్ప వ్యక్తిగా అనిపించవచ్చు. ఇకమీదట ఈ సమాజంలో ఇంత కంటే గొప్ప వ్యక్తులను చూడబోతున్నావు. వారితో కూడ తగిన గౌరవమర్యాదలతో ప్రవర్తించాలి.

●

# మంచి ఉపాధ్యాయుడు అత్యుత్తమ ఉపాధ్యాయుడు!

ఎంతోమంది మంచి ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు ఉన్నారు. వారిలో అత్యుత్తమ అధ్యాపకులుగా మారుతుండేది కొంత మంది మాత్రమే! వీరికి మధ్యనున్న బేధాలు ఏమిటి? ఒక అత్యుత్తమ ఉపాధ్యాయిని/ఉపాధ్యాయునిగా మారేందుకు ఏమి చేయాలి?

- ఒక విద్యార్థికి ఒక పాఠం అర్థంకాకపోయినట్లయితే, మంచి అధ్యాపకుడు ఆ పాఠం అర్థమయ్యేంతవరకు మళ్ళీ మళ్ళీ వివరించి చెబుతుంటాడు. అత్యుత్తమ ఉపాధ్యాయుడు, ఆ విద్యార్థికి సదరు పాఠం అర్థం కాలేదనే విషయాన్ని గ్రహించి, ఆ సమస్యను పరిష్కరించేందుకు ప్రయత్నిస్తుంటాడు.
- ఎటువంటి సమస్యనైనా ఏవిధంగా పరిష్కరించాలనే విషయాన్ని మంచి అధ్యాపకుడు నేర్పిస్తుంటాడు. అత్యుత్తమ అధ్యాపకుడు, విద్యార్థిని విద్యార్థులు తన సాయాన్ని ఎదురుచూడకుండా సదరు సమస్యను ఎలా పరిష్కరించాలనే విషయాన్ని నేర్పిస్తుంటాడు.



- ఒక మంచి ఉపాధ్యాయుడు, తన విద్యార్థిని విద్యార్థులకు పాఠం లోని విషయాలన్నింటినీ నేర్పిస్తుంటాడు. అత్యుత్తమ ఉపాధ్యాయుడు, ఆ పాఠానికి సంబంధించి తన విద్యార్థిని విద్యార్థులు ఆలోచనలో మునిగిపోయేవిధంగా చేస్తుంటాడు. సదరు ఆలోచనలు భవిష్యత్తులో ఏవిధంగా ఉపయోగపడతాయనే విషయాన్ని అవగతం చేస్తుంటాడు.
- ఒక మంచి ఉపాధ్యాయుడు, పరీక్షలలో మంచి మార్కులను పొందే విధంగా విద్యార్థిని విద్యార్థులకు శిక్షణ ఇస్తుంటాడు. అత్యుత్తమ ఉపాధ్యాయుడు తన బోధనలు విద్యార్థిని విద్యార్థులు పలు సంవత్సరాలపాటు తమ మనస్సులలోనే పదిలపరుచుకుని, జీవితానికి తగినవిధంగా ఉపయోగించుకోవాలని ఆశిస్తుంటాడు.
- ఒక మంచి ఉపాధ్యాయుడు విద్యార్థిని విద్యార్థుల నుంచి గొప్ప గౌరవమర్యాదలను సంపాయిస్తుంటాడు. ఒక అత్యుత్తమ ఉపాధ్యాయుడు తన విద్యార్థులకు రోల్‌మోడల్‌గా ఉంటుంటారు.
- ఒక మంచి ఉపాధ్యాయుడు, తన విద్యార్థిని విద్యార్థులందరికీ పాఠాలను చక్కగా అర్థమయ్యేవిధంగా చెబుతుంటాడు. అత్యుత్తమ ఉపాధ్యాయుడు, విద్యార్థులను ప్రోత్సహిస్తుంటాడు.
- ఒక మంచి ఉపాధ్యాయుడు, తన విద్యార్థిని విద్యార్థులందరూ ఏ విధంగా చదువుతున్నారనే విషయాన్ని గమనిస్తూ, వారి యొక్క ప్రతిభను మెరుగుపరుస్తుంటాడు. ఒక అత్యుత్తమ ఉపాధ్యాయుడు, వారు ఎక్కడనుంచి వచ్చి చదువుకుంటున్నారనే విషయాన్ని గ్రహించి, వారి ఆత్మవిశ్వాసాన్ని బలపరుస్తుంటాడు.
- ఒక మంచి ఉపాధ్యాయుడు, పరీక్షలకు సంబంధించిన జవాబు పత్రాలను సరిదిద్ది, మంచి మార్కులను పొందినవారిని అభినందిస్తుంటాడు. ఒక అత్యుత్తమ ఉపాధ్యాయుడు, ఒక్కొక్క విద్యార్థి, విద్యార్థిని యొక్క ప్రతిభను గ్రహించి, వారితో ప్రత్యేకంగా మాట్లాడుతూ, ప్రోత్సహిస్తుంటాడు.
- ఒక మంచి ఉపాధ్యాయుడు, తను బోధించే పాఠం పట్ల అమితమైన ఆసక్తిని కనబరుస్తుంటాడు. ఒక అత్యుత్తమ ఉపాధ్యాయుడు, పాఠం పట్ల అమితమైన శ్రద్ధను కనబరుస్తుంటాడు.
- ఒక మంచి ఉపాధ్యాయుడు, ఆ పాఠంలోని విషయాలను గురించి వివరించి చెబుతుంటాడు. ఒక అత్యుత్తమ ఉపాధ్యాయుడు, అవి పాఠంగా ఎందుకు అందించారనే విషయాన్ని వివరిస్తుంటాడు.
- ఒక మంచి ఉపాధ్యాయుడు, తన విద్యార్థిని విద్యార్థులు తమ యొక్క ప్రతిభను గ్రహించి, చదువుకునేందుకు ప్రోత్సహిస్తుంటాడు. ఒక అత్యుత్తమ ఉపాధ్యాయుడు, తన విద్యార్థిని విద్యార్థులకు వారి యొక్క ప్రతిభను వారికే అవగతం చేస్తుంటాడు.
- ఒక మంచి ఉపాధ్యాయుడు, జీవితంలో కొన్నిసార్లు విద్యార్థిని విద్యార్థులకు గుర్తుకొస్తుంటాడు. ఒక అత్యుత్తమ ఉపాధ్యాయుడు, తన విద్యార్థులకు జీవితపర్యంతం గుర్తుకొస్తూనేవుంటాడు.

## అధ్యాపకులను గౌరవించే దేశం!

ప్రపంచంలోనే అత్యుత్తమ విద్యావ్యవస్థను కలిగిన దేశంగా ఫిన్‌ల్యాండ్‌ను పేర్కొంటుంటారు. అక్కడ ప్రాథమిక పాఠశాలలో చేరుతుండే విద్యార్థిని విద్యార్థులకు మొదటి ఆరు సంవత్సరాలకు ఒకే ఒక ఉపాధ్యాయుడే పాఠాలను బోధిస్తుంటాడు. పిల్లలను అర్థం చేసుకుని, క్రమశిక్షణతో చదువును, జీవితానికి సంబంధించిన పరిజ్ఞానాన్ని అందిస్తూ మార్గనిర్దేశం చేయడమనేది ఉపాధ్యాయిని ఉపాధ్యాయుల యొక్క బాధ్యత. ఒక్కొక్క పాఠశాలలోని పరిస్థితులకు తగినవిధంగా పాఠ్యాంశాలను చదివించే పద్ధతులను గురించి తీర్మానించుకునే స్వతంత్రం అధ్యాపకులకు ఉంటుంది. ప్రాథమిక పాఠశాలలో చేరిన ఒక విద్యార్థి, ఉన్నత విద్యను చదువుకుంటున్నప్పుడు ఒకే ఒక పరీక్షను వ్రాస్తే చాలు. 'మాటిమాటికీ పరీక్షలను వ్రాసినందువల్ల మాత్రమే పిల్లలు తెలివిగలవారుగా మారడం లేదు' అని చెబుతున్నారు ఫిన్‌ల్యాండ్ విద్యావేత్తలు. మన దేశంలో వైద్యకళాశాలలో చేరేందుకు సీటు దొరకడమనేది కష్టం. ఫిన్‌ల్యాండ్‌లో ఉపాధ్యాయ శిక్షణ కళాశాలలో సీటు దొరకడం కష్టం. దరఖాస్తులు పెట్టుకున్న 10 మందిలో ఒకరికి మాత్రమే ఉపాధ్యాయ శిక్షణలో చేరేందుకు అవకాశం దొరుకుతుంటుంది. వైద్యులు, కళాశాల ప్రొఫెసర్లకు సరిసమమైన జీతం, పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులకు లభిస్తోంది. ఫిన్‌ల్యాండ్‌లో ఉపాధ్యాయవృత్తి గౌరవప్రదమైన వృత్తిగా భావించబడుతోంది.

## ఎవరినీ ఫెయిల్ చేయని పాఠశాల!

స్వీడన్ దేశంలోని పాఠశాలల్లో ఎవరినీ ఫెయిల్ చేయడమనేది జరుగదు. ఒక విద్యార్థి చక్కగా చదువకపోయినట్లయితే, వెంటనే అదొక పెద్ద సమస్యగా పాఠశాల యాజమాన్యం భావిస్తుంటుంది. ఉపాధ్యాయిని ఉపాధ్యాయులందరూ తల్లిదండ్రులతో మాట్లాడి, అందుకు తగిన కారణాన్ని కనిపెట్టి, సరిచేసేందుకు ప్రయత్నిస్తుంటారు. 'నువ్వు మొదటి ర్యాంక్', 'నువ్వు చివరి ర్యాంక్'అంటూ ముద్రవేయడం స్వీడన్ పాఠశాలల్లో లేదు. ఎ, బి, సి అనే గ్రేడ్ పద్ధతులు అనుసరించబడుతుంటాయి. మార్కుల ప్రకారం గ్రేడ్‌లను విభజించడం లేదు. పరిస్థితులకు అనుగుణంగా గ్రేడ్‌లను నిర్ణయించడం లేదు.

ఉదాహరణకు, ఒక విద్యార్థి ఒక పరీక్షను వ్రాయలేకపోయినట్లయితే, తనను ఫెయిల్ చేయడం మన ఊరు పద్ధతి. అయితే, స్వీడన్ విద్యార్థి ఒక పరీక్షను వ్రాయలేకపోయినట్లయితే, 'ఎఫ్ గ్రేడ్'ను అందిస్తారు. 'కొన్ని కారణాల వలన ఇతడిని పరీక్ష ద్వారా శోధన చేసేందుకు కుదరలేదు'అని దాని అర్థం.





## ఒక్కొక్క చిన్నారికి ఒక్కొక్క పాఠశాల!

పోలెండ్ దేశంలో పలు విభిన్నమైన విద్యావ్యవస్థలతో కూడిన పాఠశాలలు ఉన్నాయి. వాల్‌డోర్ఫ్ అనే పాఠశాలలో విద్యార్థులు అందరికీ ఒకేవిధమైన పాఠ్యప్రణాళిక ఉండదు. 'ఒక్కొక్క విద్యార్థి దేనిని చక్కగా చదువగలుగుతున్నాడు, అతని ప్రతిభ ఏమిటి' అనే విషయాలను పరిశీలించి, విడివిడి పాఠ్యప్రణాళికలను అందిస్తుంటారు. చక్కగా చదువగలిగిన విద్యార్థిని విద్యార్థులను ఎంపిక చేసి, వారు మరిన్ని విషయాలను తెలుసుకునేందుకు తగిన పాఠ్యప్రణాళికలను అందిస్తుంటుంది ఇంకొక పాఠశాల.

మెల్లగా పాఠాలను చదువుతుండే విద్యార్థిని విద్యార్థుల కోసం ప్రత్యేక పాఠశాలలు ఉంటుంటాయి. ఒక విద్యార్థికి, అతని తల్లిదండ్రులు పాఠాలను బోధించేవిధంగా సౌకర్యాలను కల్పిస్తుండే పాఠశాలలు ఉన్నాయి. 'ఒకరు చేయగలిగినది, నేర్చుకునేది, ఇంకొకరికి కుదరకపోవచ్చు. ఈవిధమైన విభిన్నతలు ఉన్నప్పుడు, ఎలా అందరు విద్యార్థిని విద్యార్థులకు ఒకేవిధమైన పాఠ్యప్రణాళికలను అందించేందుకు కుదురుతుంది?'అనే ప్రశ్నను, పోలెండ్ దేశానికి చెందిన పాఠశాలలు మనలను ప్రశ్నిస్తున్నాయి.

## పరిశోధన ముఖ్యం!

ఒక విషయాన్ని పాఠంలాగ పెట్టేముందు, దానిని గురించి బాగా పరిశోధించి, అది ఎలాగ, ఏ వయస్సులో నేర్పించాలనే విషయమై నిర్ణయాన్ని తీసుకోవడంలో ఆస్ట్రేలియా దేశం ఉన్నతస్థానంలో ఉన్నది. ఉదాహరణకు పిల్లలు ఏవిధంగా గడియారాన్ని చూసి, సమయాన్ని గురించి చెబుతున్నారనే విషయాలను గురించి పరిశోధన చేస్తుంటారు. మొట్టమొదట పిల్లలు సూర్యోదయం, సూర్యాస్తమయాలను అర్థం చేసుకుంటుంటారు. ఆ తదనంతరం 'తక్కువ సమయం, ఎక్కువ సమయం' అనే విషయాలను అవగతం చేసుకుంటుంటారు. నౌకలో వెళితే మెల్లగా, విమానంలో వెళితే వేగంగా వెళ్ళేందుకు కుదురుతుందని అర్థం చేసుకుంటారు. ఆ తరువాతే కాలాన్ని చూపిస్తూ ఉండే గడియారంలో చిన్న ముల్లు, పెద్ద ముల్లులను గురించి తెలుసుకునేందుకు ప్రయత్నిస్తుంటారు. డిజిటల్ గడియారాన్ని చూసి, ముళ్లగడియారంలోని సమయాన్ని సరిచేయగల తెలివితేటలను పొందిన పిదపే, చిన్నారులు గడియారాన్ని చూస్తూ సమయాన్ని చెప్పే విషయంలో కూడ ఎంతగా పరిశోధిస్తున్నారనే విషయాన్ని గమనించండి. ఇదే ఆస్ట్రేలియా పాఠ్యప్రణాళిక యొక్క బలం. ఈవిధమైన విద్యాబోధన ద్వారా పిల్లలలో పరిశీలన శక్తి మరింతగా పెరుగుతుంటుంది.

'ఉన్నత పాఠశాలలో పాఠాలను బోధించే అధ్యాపకులకు అధిక మొత్తములో జీతం, ప్రాథమిక పాఠశాల అధ్యాపకులకు తక్కువ జీతం' అనే తేడాలు అక్కడ లేవు. దాదాపు అధ్యాపకులందరికీ ఒకేవిధమైన జీతం. అందువల్లనే ఆ దేశంలో ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు సమభావనతో కృషి చేస్తుంటారు.





## నూతన పాఠశాల!

కొలంబియా దేశం యొక్క విద్యావిధానం 'ఎక్స్‌క్యూలా న్యూవా' (నూతన పాఠశాల) అని పిలువబడుతోంది. సాధారణముగా ఒక తరగతి గదిలో అధ్యాపకుడు, విద్యార్థిని విద్యార్థులు ఎదురెదురుగా ఉంటుంటారు. అధ్యాపకులు బ్లాక్‌బోర్డుపై చాక్‌పీసుతో వ్రాస్తూ పాఠాన్ని బోధిస్తుంటారు. విద్యార్థిని విద్యార్థులు వరుసక్రమంలో ఎదురుగా కూర్చుని పాఠాన్ని వింటుంటారు. 'పాఠాన్ని తగిన సమయానికి ముగించాలి. తన తరగతి విద్యార్థిని విద్యార్థులందరినీ పాస్ అయ్యేవిధంగా చేయాలి' అంటూ అధ్యాపకుడు ఆతృత పడుతుంటాడు.

'ఎక్స్‌క్యూలా న్యూవా' పద్ధతిలో ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు గుండ్రంగా, లేక పొడవైన వర్తులాకారంలో కూర్చునివుంటారు. విద్యార్థిని విద్యార్థులు తమ చేతుల్లో పాఠ్యప్రణాళికలతో ఉంటుంటారు. అక్కడ అధ్యాపకులు మొత్తముగా పాఠాన్ని బోధించడమనేది జరుగదు. సంభాషణ ద్వారానే చదువు మొదలవుతుంటుంది. ఉదాహరణకు 'చెట్లు కిరణజన్య సంయోగ క్రియ ద్వారా ఆహారాన్ని తయారు చేసుకుంటున్నాయి' అనే పాఠం, పాఠ్యప్రణాళికలో ఉన్నట్లయితే, విద్యార్థిని విద్యార్థులు దానిని గురించి మాట్లాడుతుంటారు. వారే చదువుకుంటూ ఒకరికొకరు చర్చించుకుంటూ పాఠాన్ని నేర్చుకునేందుకు ప్రయత్నిస్తుంటారు. ఆ పాఠం కొంతమందికి అర్థమవుతుంటుంది. కొంతమందికి సరిగ్గా అర్థమైయుండదు. అప్పుడు అధ్యాపకుని ప్రశ్నిస్తుంటారు. ఆయన ఆ సందేహాలకు జవాబు చెబుతారు.

స్వయంగా నేర్చుకోవడం ద్వారా పాఠాలను చక్కగా అర్థం చేసుకుంటుంటారు. విద్యార్థిని విద్యార్థులే ఒకరికొకరు అధ్యాపకులుగా మారిపోవడంతో, చక్కగా నేర్చుకోవడం జరుగుతోంది.

# ప్రోత్సాహాన్ని అందించండి ఉపాధ్యాయులూ!



తడిగానున్న బంకమట్టి ముద్దలవలె పాఠశాలలోకి అడుగు పెడుతుండే చిన్నారులను, అందమైన శిల్పాలుగా మార్చేస్తుంటారు ఉపాధ్యాయులు. ''నీవంటి ఉత్తములు వేరెవ్వరూ లేరు. నిన్ను చూసి నేను గర్విస్తున్నాను. నువ్వు ప్రత్యేకమైన లక్షణాలను కలిగినవాడివి. నువ్వు సాధించగలవని నేను నమ్ముతున్నాను. ఈ తరగతిలో నేను సంతోషముగా ఉన్నానంటే, అందుకు నువ్వే కారణం. నువ్వు గొప్ప ప్రతిభావంతుడవు. నీ ప్రతిభాపాటవాలతో నన్ను ఆశ్చర్యపరుస్తున్నావు. నువ్వు దయార్ద్రహృదయాన్ని కలిగివున్నావు. నీ చుట్టూవున్న వారందరికీ సంతోషానందాలను పంచుతున్నావు. నువ్వు చేసినది అత్యుత్తమమైన పని. ఈ పనిని కొనసాగించినట్లయితే, మన పాఠశాలకు, మీ కుటుంబానికీ గౌరవాన్ని అందించినట్లవుతుంది. మన పాఠశాలలో నువ్వే నెంబర్ 1 విద్యార్థివి''అంటూ ఉపాధ్యాయులు పొగడుతున్నప్పుడు, చివరి బెంచీలలోనున్న విద్యార్థులు కూడ మొదటివరుసలోకి వచ్చేస్తుంటారు.

ఆశావహదృక్పథంతో కూడిన మాటలతో ప్రోత్సహిస్తుండే ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పలు చిన్నారులకు తల్లిగా, తండ్రిగా గోచరిస్తుంటారు. పాఠ్యపుస్తకాలను దాటి, తమ జీవితానుభవాలను పిల్లలతో పంచుకుంటూ ఈ ప్రపంచంలో తీయనైన జీవితానికి తగిన ప్రోత్సాహాన్ని అందిస్తుండేది ఉపాధ్యాయులే! అందుకు తగినవిధంగా కొన్ని ప్రాథమిక విషయాలు :

- తమను క్రమశిక్షణతో ఉంచుతుండే విషయాలను గురించి పిల్లలకు నేర్పించండి.
- జీవితం యొక్క లక్ష్యం ఏమిటనే విషయాన్ని పిల్లలకు అవగతం చేయండి.
- ఏ విషయాన్నైనా ఎటువంటి జంకు లేకుండా వ్యక్తీకరించగల పరిస్థితులను వారికి కల్పించండి.
- తరగతి గదిని దాటిన ప్రపంచాన్ని పరిచయం చేయండి.
- పుస్తకాలలోని అక్షరాలు మాత్రమే అనుభవాలను అందించవు. జీవితానుభవాలనే ప్రాక్టికల్ పాఠాలుగా నేర్పించండి.
- అప్పుడప్పుడు బహుమతులను అందించి ఆశ్చర్యపరచండి. జీవితములో పురోగమిస్తోన్న ఒక్కొక్క దశలో బహుమతులు లభిస్తాయనే విషయాన్ని అవగతం చేయండి.
- పోటీలు అనేవే లేకుండా జయాపజయాలను పొందేందుకు కుదరదు. అయితే, ఎటువంటి ఈర్ష్యాద్వేషాలను కలిగించకుండా, ఆరోగ్యవంతమైన పోటీలను వారి ముందుకు తీసుకొచ్చేందుకు ప్రయత్నించండి. అపజయాలు ఎదురైనప్పుడు కృంగిపోకుండా పోరాటాన్ని కొనసాగించేందుకు తగిన మానసిక బలాన్ని కల్పించండి.
- అవసరమైన సమయాలలో పొగడ్తలతో కూడిన మాటలతో వారిని సంతోషపరచండి. అందరిముందు పొగిడేందుకు ప్రయత్నించండి.
- బాధ్యతాయుతమైన భావన, సమిష్టిగా కృషి చేసేందుకు తగిన బలాన్ని వారు పొందేందుకు మార్గనిర్దేశం చేయండి.
- వారు, కొత్తగా ఎటువంటి ప్రయత్నాలను చేస్తున్నప్పటికీ వారిని మనఃస్ఫూర్తిగా అభినందించండి. అటువంటి ఆనందకరమైన సందర్భాలను వారు అనుభవించేవిధంగా చేయండి.
- ఆందోళనను ఏవిధంగా అదుపులో పెట్టవచ్చనే విషయాన్ని నేర్పించండి. ఏదో ఒక విషయాన్ని వారు సరిగ్గా చేయలేకపోయినప్పుడు 'ఇంతటితో ఈ ప్రపంచం ముగిసిపోలేదు'అనే విషయాన్ని వారికి చక్కగా అవగతం చేయండి.
- వారు ఎటువంటి ప్రతిభాపాటవాలను కలిగివున్నారు, ఏ యే విషయాలపట్ల ఆసక్తిని కనబరుస్తున్నారనే విషయాలను తెలుసుకునేందుకు మీకంటే ఉత్తమమైన వ్యక్తులు వేరెవ్వరూ లేరన్నది నిజం.
- లక్ష్యాలను నిర్ణయించుకుని, వాటిని సాధించేందుకు తగిన మార్గనిర్దేశం చేయండి. వారు విజయాలను సాధించేందుకైన తగిన అవకాశాలను ఏర్పరచండి.



Owned, Published by K.R. NAGARAJAN, Published from 10, Sengunthapuram Mangalam Road, TIRUPUR - 641 604 &
Printed by B. ASHOK KUMAR at RATHNA OFFSET PRINTERS, 40, Peters Road, Royapettah, Chennai - 600 014. Editor : T.J. GNANAVEL



Inners for Winners
RAMRAJ
VESTS
BRIEFS • TRUNKS
Shreyas Iyer - Cricketer
SCAN QR CODE FOR
STORE LOCATION
SUKRA
SUPER FINE COTTON VESTS
ROMEX
SUPERIOR BANIANS
RISE-UP
PREMIUM BANIANS
ACOSTE
LUXURY INNERWEARS
Breeze
Eye Let Vests
WinStripe
STRIPED BANIANS
ARCHERY
GYM VEST
COMPACT
PREMIUM COTTON RIB VESTS
LITTLE STARS
KIDS INNERWEARS
Available at Ramraj Showrooms and All Leading Textile Shops | Shop Online at www.ramrajcotton.in

Theata Telupu Monthly - Postal Registration No.TN/TRU/29/2023-2025. Registered with the Registrar of Newspapers for India under No.TNTEL/2017/74075. Day of Publishing : 01-09-2025. Posted at Tirupur BPC on 5th of every month.

